

సింహగిరిపై కూలిన గోడ



కొండంత విషాదం

అంతులేని వేదన, మిన్నంటిన రోదన



సింహగిరిపై గోడ కూలిన ప్రాంతం

కేజీహెచ్‌కు సింహగిరి ఘటన మృతదేహాలు

విగతజీవులైన తమ వారిని చూసి కన్నీరుమున్నీరైన కుటుంబీకులు

- స్వామి ఇది నీకు తగునా అంటూ విలపించిన మహేశ్ తల్లి శాంతి
- భార్య, కుమార్తె, సోదరిని కోల్పోయి తీవ్ర విషాదంలో పైలా కనకారావు
- ఓదార్చిన ప్రజాప్రతినిధులు

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): 'బాబూ, బుజ్జీ మమ్మల్ని విడిచి వెళ్లిపోయావా... నాకు ఏ బాధొచ్చినా అమ్మా అంటూ పక్కనే ఉండేవాడివి. ఇప్పుడు నన్ను ఎవరు చూస్తారు నాన్నా. నేనెందుకు బతకాలి రా. ఆ దేవుడు నన్నైనా తీసుకు పోయాడు కాదే'...అంటూ గుండెలు అవిసేలా రోదించారు గోడ కూలిన ఘటనలో మృతిచెందిన పిల్లా మహేశ్ తల్లి శాంతి. ఈ ప్రమాదంలో శాంతి కుమారుడు, కోడలితోపాటు వియ్యపురాలు, కోడలి మేనత్త ప్రాణాలు కోల్పోయారు. గోడ కూలిన ఘటనలో మొత్తం ఏడుగురు మృతిచెందగా, అందులో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడానికి కేజీహెచ్ మార్చురీకి తీసుకు వచ్చారు. మృతుల కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చారు. విగతజీవులుగా మారిన తమ వారిని చూసి కన్నీరుమున్నీరైన తీరు అక్కడ ఉన్న వారి హృదయాలను ద్రవింపజేసింది. మృతిచెందిన వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భోరున విలపించారు. బాధిత కుటుంబ సభ్యులను మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఓదార్చేందుకు ప్రయత్నించారు.

నా బిడ్డకు దైవ భక్తి మెండు

'నా బిడ్డకు దైవభక్తి ఎక్కువ. తరచూ ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటుంటాడు. ఇప్పుడు ఆ భక్తే అతడిని మా నుంచి దూరం చేసింది' అంటూ పత్తి దుర్గా స్వామినాయుడు తండ్రి వీర వెంకట సత్యనారాయణ విలపించారు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరంలో ఉంటున్న ఆయన కుమారుడు మృతి విషయాన్ని తెలుసుకుని మధ్యాహ్నంకల్లా కేజీహెచ్ మార్చురీ వద్దకు వచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత, ఇతర నేతలు ఆయనను ఓదార్చారు.

- పత్తి వీర వెంకట సత్యనారాయణ (దుర్గాస్వామినాయుడు తండ్రి)



కొడుకు, కోడలు వెళ్లిపోయారు... ఎవరి కోసం బతకాలి



'నా బిడ్డను నా నుంచి దూరం చేసిన దేవుడికి దయ లేదు. స్వార్థం చూసుకుని గోడలు కట్టి నా బిడ్డను నాకు కాకుండా చేశారు. బంగారం లాంటి కొడుకు, కోడలు వెళ్లిపోయారు. వాళ్లను ఎవరు తెచ్చిస్తారు. ఇక నేను ఎవరి కోసం బతకాలి. బాబూ మహేషా ఎక్కడున్నావయ్యా. నా మంచిచెడుల గురించి ఆలోచించేవాడివి. ఇప్పుడు నాకు ఎవరున్నారయ్యా. శైలూ నన్ను వదిలి పెట్టి వెళ్లిపోయావా. కూతుర్ని అంటివి కదమ్మా...నేను వెళ్లిపోయినా బాగుండేది. దేవుడు ఇలా ఎందుకు చేశాడో' అంటూ పిల్లా మహేశ్ తల్లి శాంతి కన్నీరుమున్నీరు అయ్యారు. కొడుకు, కోడలి మృతదేహాలకు పోస్టుమార్టం చేయొద్దని, తన బిడ్డను చూపించాలని అక్కడకు వచ్చిన హోంమంత్రి అనితతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను ఆమె వేడుకున్న తీరు గుండెలను బరువెక్కించింది.

- పిల్లా శాంతి, మహేశ్ తల్లి

బాబూ ఎక్కడికి వెళ్లిపోయావురా



సింహాచలం ఘటనలో మృతి చెందిన యడ్ల వెంకట రావు కుటుంబ సభ్యులు మార్చురీ వద్ద భోరున విలపించారు. వెంకటరావు తల్లి యర్రయ్యమ్మ కుమారుడిని పదేపదే తల్చుకుంటూ బాబూ ఎక్కడికి వెళ్లిపోయావురా అంటూ భోరున విలపించారు. ఇక నాకు దిక్కెవరు రా బిడ్డ అంటూ కన్నీరు మున్నీరయ్యారు. భర్త చనిపోయిన విషయాన్ని తట్టుకోలేక భార్య రామలక్ష్మి, నాన్న ఎక్కడ అంటూ పిల్లలు ప్రవీణ్, పృథ్వీ భోరున విలపించారు. బంధువులు కన్నీళ్లపెట్టుకుంటూ వారిని ఓదారుస్తున్నారు.

-యడ్ల యర్రయ్యమ్మ, వెంకటరావు తల్లి

ముగ్గురిని కోల్పోయి.. తీవ్ర విషాదంలో కనకారావు



సింహాచలం ఘటనలో ముగ్గురిని (కుమార్తె శైలజ, భార్య పైలా వెంకటరత్నం, సోదరి గుజ్జరి మహాలక్ష్మి) కోల్పోయిన పైలా కనకారావు షాక్‌లోకి వెళ్లిపోయారు. మార్చురీ వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన కన్నీరు,మున్నీరుగా విలపించారు. తనకు ఇంకెవరు దిక్కు అంటూ బంధువులు, కుటుంబ సభ్యులతో చెప్పుకుంటూ కుమిలిపోయారు. గుజ్జరి మహాలక్ష్మి కుమారుడు గురుప్రసాదరావు తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. భోరున విలపిస్తున్న అతనిని కుటుంబ సభ్యులు, బంధువులు ఓదార్చారు.

కుటుంబమంటే తమ్ముడికి ఎంతో ఇష్టం



కుటుంబమంటే తమ్ముడికి ఎంతో ఇష్టమని, నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాడని ప్రమాదంలో మృతిచెందిన ఈశ్వర శేషారావు సోదరుడు ఆది లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దకు చేరుకున్న ఆయన తమ్ముడి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. మమ్మల్ని విడిచి ఎలా వెళ్లిపోయావు రా తమ్ముడూ అంటూ కన్నీరు మున్నీరయ్యారు. శేషారావు ఇక లేడంటే అమ్మ, నాన్న నమ్మలేకపోతున్నారని వాపోయాడు.

- శేషారావు సోదరుడు లక్ష్మీనారాయణ

దైవ దర్శనానికని వెళ్లి తిరిగిరాని లోకాలకు...

చందనోత్సవంలో ఊహించని ప్రమాదం

- గోడ కూలి ఏడుగురు మృతి చెందడంతో నగరవాసుల దిగ్భ్రాంతి
- విచారణకు త్రిసభ్య కమిటీని నియమించిన ప్రభుత్వం
- 72 గంటల్లో నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఎంతో భక్తితో వచ్చిన 'వారు' ఊహించని ప్రమాదంలో ఊపిరి అందక అశువులు బాశారు. సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకోవాలనే కోర్కె తీరకుండానే తనువు చాలించారు. సింహగిరిపై చందనోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటన నగరవాసులను తీవ్రంగా కలచివేసింది.







శిథిలాల కింద మృతదేహాలు

ఆకస్మికంగా దట్టమైన మేఘాలు కమ్ముకొని వరుణుడు గర్జిస్తే... స్వామి కరుణించాడని భావించారు. ఆ శీతల పవనాలను పూర్తిగా ఆస్వాదించక ముందే మీద పడిన గోడ ఉక్కిరిబిక్కిరి చేసి ఏడుగురి ప్రాణాలను బలి తీసుకుంది. వారిలో నలుగురు పురుషులు కాగా ముగ్గురు మహిళలు. ఏడుగురిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందినవారు. సింహగిరిపై ఏనాడూ ఇలాంటి ఘటన జరగలేదు. చిన్న చిన్న తోపులాటలు తప్పితే ఇలాంటి ప్రమాదం జరగడం ఇదే తొలిసారి. దాంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇలాంటి ఘటనలు మరెక్కడా జరగకూడదని భావించి, తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో కట్టడాల పటిష్ఠతపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. సింహగిరి ఘటనపై త్రిసభ్య కమిటీని వేసి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని కోరింది. ప్రమాదానికి దారితీసిన కారణాలు, బాధ్యులు, దానితో ముడిపడిన ఇతర అంశాలన్నింటిని నివేదించాలని సూచించింది.

తొలిసారి చందనోత్సవానికి వెళ్లినవారు ఐదుగురు...

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింహగిరిపై బుధవారం తెల్లవారు జామున గోడ కూలిన ఘటనలో మధురవాడ చంద్రంపాలేనికి చెందిన పిల్లా మహేశ్ (30), ఆయన భార్య శైలజ (27), శైలజ తల్లి పైలా వెంకటరత్నం (45), ఆమె మేనత్త గుజ్జారి మహాలక్ష్మి (65), డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు (29), పతి దుర్గాప్రసాద్ నాయుడు (30), అడవివరానికి చెందిన ఎడ్ల వెంకట రావు మృతిచెందారు. వీరిలో ఐదుగురు తొలిసారి అప్పన్న నిజరూపం దర్శనం చేసుకునేందుకు వెళ్లినట్టు చెబుతున్నారు. యడ్ల వెంకటరావు, మహాలక్ష్మి గతంలో చందనోత్సవానికి వెళ్లారు. మిగిలినవారు మాత్రం మొదటిసారి చందనోత్సవానికి వెళ్లినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

అంబులెన్స్‌ల సైరన్లతో హోరెత్తిన సింహగిరి

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చందనోత్సవ సమయాన వరాహ లక్ష్మీనృసింహస్వామి నామస్మరణతో మారుమోగాల్సిన సింహగిరి బుధవారం తెల్లవారుజామున అంబులెన్స్‌ల సైరన్లతో హోరెత్తిపోయింది. రూ.300 క్యూలో భక్తులపై గోడ కూలిపోవడంతో దాని కింద చాలామంది చిక్కుకుపోయారు. ఉదయం సుమారు మూడు గంటల సమయాన ఈ దుర్ఘటన జరగ్గా...

... మిగతా 8వ పేజీలో

ఈదురు గాలులతో వర్షం

పలు మండలాల్లో దంచికొట్టిన వాన

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం



కశింకోటలో కురుస్తున్న వర్షం

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి-న్యూస్ నెట్‌వర్క్): జిల్లాలో పలు మండలాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు దఫదఫాలుగా వర్షం కురిసింది. ఈదురు గాలులు వీచడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున, సాయంత్రం ఈదురు గాలులతో కుండపోతగా వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. డ్రైనేజీలు పొంగడంతో రహదారులు జలమయం అయ్యాయి. అచ్యుతాపురం, ఎలమంచిలి మండలాల్లోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో భారీ వర్షం పడింది. ఇళ్లపై రేకులు లేచిపోయాయి. గొర్లెధర్మవరంలో పిడుగుపడి గేదె మృతిచెందింది. ఏటికొప్పాకలో ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు కలవడంతో నిప్పు రవ్వలు కిందనున్న గడ్డి వాములపై పడడంతో దగ్ధం అయ్యాయి. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. మామిడి తోటల్లో కాయలు నేలరాయి. మాకవరపాలెం, నర్సీపట్నం, రాంబిల్లి, చోడవరం, రావికమతం, దేవరాపల్లి, గొలుగొండ, చీడికాడ, బుచ్చెయ్యపేట, రోలుగుంట, కె.కోటపాడు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. కాగా ఈ వర్షం రబీ పంటలకు, సరుగుడు తోటలకు మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు.

సబ్బవరంలో 54 మి.మీ.ల వర్షం

జిల్లాలో బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 21 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సబ్బవరం మండలంలో 54 మిల్లీమీటర్లు కురిసింది. నక్కపల్లి మండలంలో 53.2, అచ్యుతాపురంలో 51.2, మునగపాకలో 47.5, ఎస్.రాయవరంలో 42.6, అనకాపల్లిలో 28.2, పాయకరావుపేటలో 38.2, కశింకోటలో 28.2, కోటవురట్లలో 28.8, పరవాడలో 23.4, రాంబిల్లిలో 22, ఎలమంచిలిలో 19.4, రావికమతంలో 13.4, మాడుగులలో 13.4, కె.కోటపాడులో 11.2, చీడికాడ 3.6, నర్సీపట్నంలో 8.2, చోడవరంలో 10, మాకవరపాలెంలో 8.4, బుచ్చెయ్యపేటలో 5.4, దేవరాపల్లిలో 4.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

కమనీయం... అప్పన్న నిజరూపం

దర్శించి తరించిన భక్తజనం

వైభవంగా చందనోత్సవం

సింహగిరికి పోటెత్తిన భక్తులు



తొలిపావంచా వద్ద అప్పన్న విగ్రహం

సింహాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): **ఏడాదికోసారి నిర్వహించే సింహాచలం వరాహలక్ష్మీ నృసింహస్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం) బుధవారం వైభవంగా జరిగింది. లక్షకుపైగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య అప్పన్నకు పైపూతగా సమర్పించిన చందన విసర్జన కార్యక్రమాన్ని మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అర్చకులు ప్రారంభించారు.**

మూలవిరాట్‌పై ఉన్న 12 మణుగుల (500 కిలోలు) సిరి చందనాన్ని నోటికి గుడ్డలు కట్టుకుని రజిత బొరిగెలతో ఒలిచి, స్వామిని నిజరూపంలోకి తీసుకువచ్చారు. అనంతరం స్వామి శిరస్సు గుండెలపై రెండు చందనపు

... మిగతా 8వ పేజీలో





అప్పన్న నిజరూప దర్శనం కోసం బారులుతీరిన భక్తులు. (ఇన్‌సెట్‌లో) సింహాద్రప్పన్నకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో హోం మంత్రి అనిత ఉన్నారు.

జనసేనలో చేరిన వైసీపీ శ్రేణులు


ఎమ్మెల్యే విజయకుమార్ సమక్షంలో మల్లవరానికి చెందిన సర్పంచ్ పిన్నమరాజు వాసు, పలువురు వైసీపీ శ్రేణులు

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలం మల్లవరం, ఉప్పవరం, తిమ్మరాజుపేట, చెర్లోపాలెం తదితర గ్రామాలకు చెందిన వైసీపీ శ్రేణులు సుమారు 200 మంది బుధవారం రాంబిల్లి మండలం హరిపురంలో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు, ఉప్పవరంనకు చెందిన వైసీపీ నేతలు చిన్నిశ్రీను, సకల ఉమామహేశ్వరి, తిమ్మరాజుపేటకు చెందిన రాపేటి గౌతమ్, చెర్లోపాలెంకు చెందిన కాయల ప్రకాశ్, అప్పికొండ బాబి, దవులూరి అప్పరాజు, అచ్యుతాపురానికి చెందిన వైసీపీ నాయకులు తమ అనుచరులతో కలిసి జనసేనలో చేరారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనసేన పార్టీ కండువాలు వేసి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అచ్యుతాపురం, రాంబిల్లి మండలశాఖల అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు, పప్పల నూకన్నదొర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలి


మెప్మా అర్బన్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న బ్యాంకు అధికారులు

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంబన సాధించాలని మెప్మా సీఎంఎం. పద్మావతి సూచించారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌లో డ్వాక్రా మహిళలు తయారు చేసిన పలు ఉత్పత్తులను బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజరు శ్రీనివాసరావు సందర్శించి పరిశీలించారు. బ్యాంకు లింకేజీని మహిళలు ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో పరిశీలించారు. మొత్తం 35 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మెప్మా సీఎంఎం, బ్యాంకు అధికారులు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు లలిత, మెప్మా సీఓలు సత్య, కృష్ణవేణి, ఆర్‌పీలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి


రచయితలను సత్కరించిన యువజన మందిరం నిర్వాహకులు

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రామీణ యువజన మందిరం ఆధ్వర్యంలో బుధవారం మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గ్రంథాలయంలో రచయితలు పి.సిహెచ్.నాయుడు, డి.శివాజీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగస్థల కళాకారులు సూరిశెట్టి రాము, కాండ్రేగుల జగ్గారావు, కమిటీ చైర్మన్ ఆడారి శ్రీకాంత్, కార్యదర్శి ఆడారి సూర్యచంద్రరామారావు, కోశాధికారి ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి శ్రీను, టెక్కలి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తలకు కిట్లు పంపిణీ

రాంబిల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హరిపురం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు కిట్ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనల మేరకు పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన కిట్లను సభ్యత్వం, ఐటీ లింక్ తీసుకున్న వలంటీర్లకు అందిస్తున్నట్టు చెప్పారు. జనసేన పార్టీని గ్రామాల్లో మరింతగా బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి, అచ్యుతాపురం ఆ పార్టీ మండలశాఖల అధ్యక్షులు పప్పల నూకన్నదొర, బైలపూడి శ్రీరామదాసు, నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టి.సిరసపల్లిలో ఉపాధి పనులు ప్రారంభం


ఉపాధి పథకం పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను బుధవారం టీడీపీ, జనసేన పార్టీల మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కూలీల వలసల నివారణతో పాటు గ్రామాలభివృద్ధికి ఉపాధి పథకం ఎంతగానో దోహదం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి, పొలమరశెట్టి నవీన్, రూప వీరగణేశ్, రంగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో అక్షయ తృతీయ వేడుకలు

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో బుధవారం అక్షయ తృతీయ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెదరామాలయం వద్ద ఆధ్యాత్మిక ప్రచారకర్త పెతకంశెట్టి రామజోగినాయుడు, నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రసాద వితరణ చేశారు. అక్షయ తృతీయ విశిష్ట వివరించారు. ఈ కార్యక్రమంలో మళ్ల కన్నుంనాయుడు, మళ్ల శేషు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులతో పాటు పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయుడు వై.అప్పారావు సూచించారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి శిబిరాల్లో భాగంగా ప్రతి రోజూ పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీషు, చిత్రలేఖనం, క్విజ్, జీకే , యోగా క్రాఫ్ట్, తదితర తరగతులు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయాధికారి ఆనంద్ పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళ్తున్న లారీకి జరిమానా

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అతివేగం, అధిక లోడుతో వెళ్తున్న లారీకి ఆర్టీవో రూ. 70 వేల జరిమానా విధించినట్టు స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు తెలిపారు. ఈ లారీని గుర్తించి ఆర్టీవో దృష్టికి తీసుకువెళ్లగా ఆయన అపరాధన రుసుం విధించినట్టు చెప్పారు.


పూడిమడకలో ఎగిరిపడిన ఇంటి పైకప్పు


అచ్యుతాపురంలో వర్షంతో జలమయమైన రహదారి

ఈదురుగాలులతో భారీ వర్షం

» పూడిమడకలో ఎగిరిన ఇంటి పైకప్పులు

అచ్యుతాపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 3.30 సమయంలో ఉరుములతో కూడిన భారీ గాలులు వీచాయి. అనంతరం గంట వరకు భారీ వర్షం కురిసింది. గ్రామంలో రహదారులపై నీరు ప్రవహించింది. తీర ప్రాంత గ్రామమైన పూడిమడకలో భారీ గాలులకు ఇంటిపై కప్పు, జగన్నాథ స్వామి ఆలయం పక్కనున్న రేకులషెడ్‌లపైకప్పులు భారీ గాలులకు ఎగిరి పోయాయి. పూడిమడక శివారు కడపాలెంలో మేరుగు ఎర్రమ్మ ఇంటిపైన రేకులు ఎగిరిపోయాయి. చెట్లు విరిగిపడ్డాయి. మండలంలో పలు గ్రామాల్లో పరిస్థితి ఇదే విధంగా ఉంది. సాయంత్రం ఐదు గంటల వరకు వర్షం పడుతూనే ఉంది. మంగళవారం రాత్రి గాలులతో కూడి వర్షానికి భోగాపురంలో చెట్లు విరిగిపడ్డాయి. వెదురువాడలో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మంగళవారం రాత్రి సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. బుధవారం సాయంత్రం గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఎలమంచిలిలో...

ఎలమంచిలి: ఎలమంచిలిలో బుధవారం తెల్లవారు జామున, సాయంత్రం ఈదురు గాలులతో కూడిన విధంగా వర్షం కురిసింది. వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు.

పాయకరావుపేటలో...


పాయకరావుపేటలో వర్షం పడుతున్న దృశ్యం

పాయకరావుపేట: వాతావరణంలో మార్పులతో బుధవారం పాయకరావుపేటలో ఈదురుగాలులతో భారీ వర్షం పడింది. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపగా సాయంత్రం నాలుగు గంటలకు ఒక్కసారిగా ఆకాశం మేఘాలు కమ్మి ఈదురుగాలులు చినుకులతో ప్రారంభమై కొద్దిసేపటికే భారీ వర్షంగా మారింది. అర గంట పాటు పడిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో ఉక్కపోతలకు గురై ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టణ ప్రజలు బుధవారం పడిన భారీ వర్షానికి వాతావరణం చల్లపడ్డంతో సేదతీరారు. కాగా ఈదురుగాలులకు మామిడి పంట నేలరాలింది. దీంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాంబిల్లిలో...

రాంబిల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. రహదారులపై నీరు చేరి ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొన్నారు. పొలాల్లో నీరు చేరింది. ఉదయం నుంచి ఎండ వేడిమితో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం పొంఅరు. వేసవి దుక్కులు, కొబ్బరి తోటలకు, అపరాల పంటలకు ఈ వర్షం ఉపయోగమని రైతులు చెవుతున్నారు..

నక్కపల్లిలో...


డొంకాడ ఎస్సీ కాలనీలో రోడ్డుపై నిలిచిపోయిన వర్షపు నీరు

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఒక మాదిరి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎండ, ఉక్కబోత ఎక్కువగా కన్పించింది. సాయంత్రం ఆకాశంపై దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. నక్కపల్లి మండలం మెరక గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. నక్కపల్లి, జానకయ్యపేట, ఉపమాక, రాజయ్యపేట, చందనాడ తదితర గ్రామాల్లో గంట సేపు ఒక మాదిరి వర్షం కురిసింది. డొంకాడ ఎస్సీ కాలనీల్లో డ్రైన్లు లేకపోవడం వల్ల, వర్షానికి కురిసిన నీరు రోడ్డుపై, కాలనీ గృహాల మధ్య నిలిచిపోయింది. కొంతమంది ఇళ్లల్లోకి వర్షపు నీరు కూడా పోయింది. దీంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎస్.రాయవరంలో...


ధర్మవరం అగ్రహారంలో రాహదారిపై చెరువును తలపిస్తున్న వర్షపు నీరు

ఎస్.రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం నుంచి సుమారు గంట పాటు ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోయి చెరువును తలపించింది. చల్లని గాలులతో ఎండలకు సతమవుతున్న ప్రజలు ఉపశమనం పొందారు.

పెదపల్లి వార్డు టీడీపీ అధ్యక్షుడిగా బొద్దపు


పెదపల్లి వార్డు అధ్యక్షుడిగాఎన్నికైన నాగేశ్వరావు కమిటీ ప్రతినిధులు

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సానిక మునిసిపాలిటీలోని 20 వ వార్డు పెదపల్లి టీడీపీ పార్టీ అధ్యక్షుడిగా మాజీ కోప్షన్ సభ్యుడు బొద్దపు నాగేశ్వరావు ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా బొద్దపు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా పందల సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా పప్పు సోముబాబులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతంకోసం అందరి సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి బొద్దపు శ్రీనివాసరావు, నేతలు జెర్రిపోతుల అప్పారావు, కరణం వెంకటరావు, అనుసూరి కృష్ణ, నమ్మి రమణ, బొద్దపు సన్యాసిరావు, ఎమ్. సత్తిబాబు, ఎమ్. శ్రీను, ఎస్. చిన్న పాల్గొన్నారు.

టీడీపీ మునగపాక గ్రామ అధ్యక్షుడుగా దాడి శివ

మునగపాక: మునగపాక టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దాడి శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఈ ఎన్నిక నిర్వహించారు. పార్టీ శ్రేణులంతా ఏక గ్రీవంగా మరోసారి దాడి శివను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కాండ్రేగుల భాగ్యరాజు, ఉపాధ్యక్షుడిగా టెక్కలి పరశురాం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాడి ముసిలినాయుడు, పెంటకోట విజయ్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అరబుపాలెం గ్రామ అధ్యక్షుడిగా ఆడారి

అరబుపాలెం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆడారి సత్యనారాయణ, కార్యదర్శిగా శరగడం జగద గణేశ్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో విశాఖ డెయిరీ సొసైటీ అధ్యక్షుడు బొడ్డేడ గంగాధర్, శరగడం యోగి నాగేశ్వరరావు, బొడ్డేడ ఉమాభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయం

» మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమాకుమారి

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక మునిసిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుంటున్నట్టు చైర్‌పర్సన్ రమాకుమారి అన్నారు. బుధవారం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షత కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఇటీవల పహల్గాంలో పర్యాటకులు, బుధవారం సింహాచలం దర్శన క్యూలో మృతి చెందిన వారి ఆత్మకు నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో రమాకుమారి మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో మునిసిపాలిటీలో ముంపు లేకుండా ఇప్పటినుంచి డ్రైనేజీల్లో సిల్టు తొలగింపు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే సూచనలతో యంత్ర పరికరాల సాయంతో పారిశుధ్య పనులు చేపట్టారు. మునిసిపాలిటీలో చేతిబోర్ల మరమ్మతు చేపట్టారు. ఇళ్ల పన్ను వసూళ్లలో రాష్ట్రంలో మునిసిపాలిటీని 10వ స్థానంలో నిలిపేందుకు కృషిచేసిన రెవెన్యూ అధికార సిబ్బందిని అభినందించారు. వీధుల్లో విద్యుత్ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా చెట్లను ఇష్టానుసారంగా నరికిపారేస్తున్నారని చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గత సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను ఆమోదించినట్టు ప్రకటించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసాదరాజు, మునిసిపల్ వైస్ చైర్మన్ ఎ.గుప్తా, ఏవో గణపతి సుబ్బారావు, టీపీవోలు శ్రీలక్ష్మి, గణేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి నిందితుడి అరెస్టు

నక్కపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో మూడేళ్ల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఓ నిందితుడిని బుధవారం అరెస్టు చేసినట్టు సీఐ కె.కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు చెప్పారు. నక్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022లో 180 కిలోల గంజాయితో ఐదుగురిని అరెస్టు చేయగా, ఇదే కేసులో మరో నిందితుడు రావికమతం మండలం గొల్లలపాలెంకు చెందిన ఎం.నూకరాజు తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. బుధవారం వేంపాడు హైవే టోల్‌ప్లాజా వద్ద అతని జాడ గుర్తించి అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు వారు చెప్పారు.

ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

ఎస్.రాయవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం అగ్రహారంలో శ్మశానవాటికలో ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మాజీ ఉప సర్పంచ్ శియ్యాదుల అచ్యుత్‌కుమార్, టీడీపీ మండల యువత అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ.5 లక్షల మండల పరిషత్ నిధులతో శ్మశానవాటికకు ప్రహరీతో పాటు ఆ ప్రదేశంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, వైసీపీ నేత కర్రి శ్రీనివాసరావు, జనసేన నేత అమలకంటి రవితేజ నాయుడు, సియ్యాదుల దొంగ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ


సత్యవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న చిట్టిబాబు, నాయకులు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును సత్యవరం గ్రామంలో బాధితుడు కాకర జగన్నాథంకు బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు అందజేశారు. జగన్నాథం ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా హోం మంత్రి వంగలపూడి అనిత సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.25 లక్షలు మంజూరు చేసినట్టు ఈ సందర్భంగా పెదిరెడ్డి చిట్టిబాబు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, నాయకులు బి.కాశీవిశ్వనాథ్, సిహెచ్.రాంబాబు, కె.సీతారాం, వడ్డాదివాసు, పి.శ్రీరాములు, ఎస్.నాగేశ్వరరావు, కె.నానాజీ, వి.అప్పారావు, దువ్వ శ్రీనువాస్, అప్పన్న, నాగేశ్వరరావు, కూండ్రపురాజు, నూకరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

» వివాహ శుభలేఖలు ఇచ్చి వెళ్తుండగా విషాదం


మృతుడు వెంకటేష్ (ఫైల్)


గాయపడిన బాబీని అనకాపల్లి ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెలలో జరగనున్న కుమార్తె వివాహ శుభలేఖలు బంధువులకు ఇచ్చి ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. మండలంలోని మర్రిబంద జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలివి.. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రైస్‌పేటకు చెందిన నక్కా నక్కా వెంకటేష్ (35), అనుపోజు బాబీ బావ బావమరుదులు. బాబీ కుమార్తెకు వచ్చే నెలలో వివాహం నిశ్చయం కావడంతో శుభలేఖలు విశాఖలోని బంధువులకు ఇచ్చి తిరిగి రామచంద్రాపురం బైక్‌పై వెళ్తుండగా, మర్రిబంద సమీపంలో ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కన డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ పోలీసులు, ఎన్‌హెచ్-5 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు గుర్తించారు. తీవ్ర గాయాలైన బాబీని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. మృతుడు వెంకటేష్ బంగారం పని చేస్తుంటారని, భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మృత దేహాన్ని ఎలమంచిలి ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేడ పైనుంచి జారిపడి కానిస్టేబుల్ మృతి

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మేడపై నుంచి కింద పడిన సంఘటనలో ఎస్ఎస్‌బీ కానిస్టేబుల్ మృతి చెందినట్టు స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు తెలిపారు. వివరాలివి.. మండలంలో అప్పికొండవానిపాలెంనకు చెందిన పూసర్ల కృష్ణ శ్రీనగర్‌లో ఎస్ఎస్‌బీ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 26న సెలవుపై స్వగ్రామం వచ్చారు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో వారి ఇంటి వద్ద ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించగా సిగ్నల్స్ లేక సమీపంలో ఉన్న అతని అన్నయ్య వెంకటరాజు ఇంటికి వెళ్లి మేడపైన గోడపై కూర్చొని ఫోన్‌లో మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తీవ్ర గాయాలైన అతని వెంటనే కుటుంబ సభ్యులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అప్పటికే కృష్ణ మృతి చెందినట్టు అక్కడ వైద్యులు నిర్ధారించారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మునగపాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో అరబుపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దుర్గా ప్రసాద్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు తెలిపారు. దుర్గా ప్రసాద్ ఇంటి నిర్మాణం కోసం ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల నుంచి రూ.8 లక్షలు, రూ.1.60 లక్షల చొప్పున రుణం తీసుకున్నాడన్నారు. ఆదాయమంతా వడ్డీలు చెల్లించడానికే సరిపోతుండటంతో మద్యానికి బానిసయ్యారు. మరోవైపు అప్పుల బాధతో మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పాడి రైతులకు దాణా బేసిన్లు పంపిణీ

అచ్యుతాపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తమ పాలసంఘం పరిధిలో గల 230 మంది పాడిరైతులకు పశుదాణా బేసిన్లను పంపిణీ చేసినట్టు మడుతూరు పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు శనివాడ ఆనందరావు తెలిపారు. రైతులంతా విశాఖ డెయిరీకి పాలుపోస్తున్నా, తాము తమ సంఘం వ్యయంతో ఈ బేసిన్లను పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ పడాల గుర్నాథరావు, కేవీ మూర్తి, పాలక వర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగుపడి గేదె మృతి

అచ్యుతాపురం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గొర్లె ధర్మవరంలో పిడుగు పడి గేదె మృతి చెందింది. మంగళవారం అర్ధ రాత్రి రెండున్నర తర్వాత ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈసందర్భంగా పిడుగు పడటంతో గొర్లె సోంబాబుకి చెందిన గేదె మృత్యువాత పడింది. ఇటీవల అప్పుచేసి రూ.45 వేలకు కొనుగోలు చేసినట్టు సోంబాబు ఆవేదన వ్యక్తంచేవరు. ప్రభుత్వం తనకు సహాయం చేయాలని ఆయన కోరారు.

ఏటికొప్పాకలో రెండు గడ్డివాములు దగ్ధం

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఏటికొప్పాకలో బుధవారం సాయంత్రం విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్‌కు రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. విద్యుత్ వైర్లనుంచి మంటలకు రైతు అప్పారావుకు చెందిన ఈ రెండు గడ్డివాములు అగ్నికి పూర్తిగా కాలిపోయినట్టు తెలిపారు. దీంతో సాయంత్రం 4 గంటల నుంచి గ్రామంలో విద్యుత్ నిలిచిపోయి గ్రామస్థులు ఇబ్బంది ఎదుర్కొన్నారు.రాత్రి 9 గంటల వరకు పునరుద్ధరించలేదు.

సాగునీటి వనరుల అభివృద్ధికి కృషిచేయాలి

ఇరిగేషన్ అధికారులకు సాగునీటి సంఘాల అధ్యక్షుల వినతి


డీఈఈ శ్రీరామ్మూర్తిని సత్కరిస్తున్న నీటి సంఘాల అధ్యక్షులు

పాయకరావుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ నాటికి మండలంలో సాగునీటి వనరులను భూమి, ముటా ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాల అధ్యక్షులు ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో డీఈఈగా బాధ్యతలు చేపట్టిన సురేశ్‌కుమార్ బుధవారం సాగునీటి సంఘాల అధ్యక్షులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో సాగునీటి వనరుల పరిస్థితులు, తక్షణం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సాగునీటి సంఘాల అధ్యక్షులతో చర్చించారు. ముటా కాలువ నీటి సంఘం అధ్యక్షులు చింతలపు రామారావు తదితరులు మాట్లాడుతూ మండలంలో సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు మంత్రి అనిత తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో మండలంలో భూమి, ముటా ఆనకట్టల ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరందేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ఈ ఏడాది ఖరీఫ్ నాటికి పూర్తిచేసేందుకు అధికారులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏఈఈగా పనిచేసిన జి.శ్రీరామ్మూర్తి డీఈఈగా నంద్యాల ఎస్ఆర్‌బీసీకి బదిలీపై వెళుతున్న సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చింతలపు పద్దు, గణపర్తి దొరబాబు, దేవవరపు రఘుతోపాటు సాగునీటి సంఘాల అధ్యక్షులు గూటూరు రామగోవిందు, జోగిరాజు, గోవిందు, ఇన్‌చార్జి ఏఈ రాజేష్ పాల్గొన్నారు.

అపురూపం.. అప్పన్న నిజరూపం

▸▸ గవరపాలెం దిబ్బవీధిలో స్వామి వారికి విశేష పూజలు



స్వామి వారిని దర్శించుకుంటున్న జోనల్ కమిషనర్ రమణ

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి గవరపా లెం దిబ్బవీధిలో గల వరహా లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బుధవారం స్వామివారు భక్తులకు నిజరూప దర్శనం ఇచ్చారు. వేకువజాము రెండు గంటలకు స్వామివారి మేలుకొలుపు నిర్వహించి, చందనం ఒలుపు కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు చేపట్టారు. అర్చకులు విశేష పూజలు జరిపిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నాలుగు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి పూజలు జరిపారు. జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ బీవీ రమణ స్వామి నిజరూపాన్ని దర్శించుకున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం చందనం పూత పూశారు. ఆలయ నిర్వాహకుడు మళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు.



స్వామి దర్శనానికి క్యూలో వేచి ఉన్న భక్తజనం

హోరు గాలి.. జోరు వాన

▸▸ నాలుగు మండలాల్లో కుండపోత ▸▸ లోతట్టు ప్రాంతాలు జలమయం ▸▸ చెరువులా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ



కశింకోటలో భారీగా కురుస్తున్న వర్షం



శారదానగర్ మూడవ వీధిలో...



పరవాడలో...



అనకాపల్లిలో చెరువును తలపిస్తున్న ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ

అనకాపల్లి టౌన్/కొత్తూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వాతావరణంలో మార్పుల కారణంగా అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో బుధవారం వేకువజామున, సాయంత్రం భారీ వర్షం కురిసింది. తొలుత ఈదురు గాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులతో కుండపోతగా పడింది. అనకాపల్లిలో వేకువజామున 16.5 ఎంఎం, సాయంత్రం 22.5 ఎంఎం వర్షపాతం నమోదైనట్టు స్థానిక వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ అంతా చెరువును తలపించే విధంగా మారిపోయింది. విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి కింద నీరు నిలిచిపోవడంతో అనకాపల్లి- చోడవరం మధ్య రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. అండర్‌బ్రిడ్జి కింద వర్షపునీటి లోంచి వస్తూ ఒక ప్రైవేటు వాహనం నిలిచిపోయింది. పలుచోట్ల వర్షపు నీటికి కాలువల్లో మురుగు తోడు కావడంతో రహదారులన్నీ అధ్వానంగా మారాయి. అలాగే, మేజర్ పంచాయతీ కొత్తూరు ప్రధాన రోడ్డు వర్షపు నీటితో చెరువును తలపించింది. బుధవారం మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల మధ్యలో భారీ వర్షం కురిసింది. రోడ్డుపై పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడంతో గొయ్యి ఎక్కడో, రోడ్డు ఎక్కడో వాహనచోదకులు గుర్తించలేక అవస్థలు పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పలు చోట్ల రోడ్డుపై మురుగు చేరింది.

కశింకోట : మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వీధులన్నీ జలమయం అయ్యాయి. ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి మొత్తం వర్షపునీటితో నిండిపోయి చెరువును తలపించాయి. ఈ కారణంగా అటుగా రాకపోకలు సాగించే వారితో పాటు వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఆర్టీసీ బస్టాండు మొత్తం బురదమయమైంది.



సబ్బవరంలో...

డ్రైనేజీ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పాటు మరికొన్ని చోట్ల కాలువల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతోనే వర్షపునీరు రోడ్డుపైకి చేరింది.

సబ్బవరం : మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధానంగా సబ్బవరంలో ప్రధాన రహదారిపైకి నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. దాదాపు గంట పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి 54 ఎంఎం వర్ష పాతం నమోదైంది.

పరవాడ : మండల కేంద్రం పరవాడ, పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. సుమారు 45 నిమిషాలకు పైగా పడడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. కొద్దిరోజులుగా ఎండలు మండిపోతుండడంతో జనం అల్లాడిపోయారు. ఫార్మాసిటీ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. కాగా, ఈ వర్షం కూరగాయల పంటలకు ఊపిరి పోస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

వయోజన విద్యకు ఊతం 'ఉల్లాస్' : డీఆర్వో



సమావేశంల మాట్లాడుతున్న డీఆర్వో సత్యనారాయణరావు

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని డీఆర్వో వై.సత్యనారాయణరావు సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం ఈ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంపై ప్రచారం నిర్వహించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ విద్యా సంవత్సరానికి 24,977 మందికి వయోజన విద్యనందించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలని జిల్లా వయోజన విద్యా విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళా శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయం, గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు బి.చిన్నికృష్ణ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎన్‌హెచ్‌ఎం కార్మికులు ధర్నా

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ వైద్యాలయం ఆవరణలో ఉన్న డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఎనిమిది గంటల పనివేళలు అమలు చేయాలని, నిర్దిష్టమైన జాబ్ చార్టులు అమలు చేయాలని, షిఫ్ట్ డ్యూటీ విధానం అమలు చేయాలని, జాతీయ, రాష్ట్ర పబ్లిక్ హాలీడేలు ఉపయోగించుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ శేషుకు వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్‌ఎం జేఏసీ సభ్యులు రామకృష్ణ, సూరప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌ఈసీఎస్ పర్మినెంట్ ఉద్యోగులకు పీఆర్‌సీ'

కశింకోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ఆర్‌ఈసీఎస్‌లో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులందరికీ పీఆర్‌సీ అమలు జరగనుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ దృష్టికి తీసుకువెళ్లి చర్చించినట్టు వివరించారు. దీంతో 113 మంది పర్మినెంట్ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల జీతంతోనే అమలులోకి వస్తుందని, 2022 పీఆర్‌సీ ఎరియర్స్ మూడు నుంచి నాలుగు వాయిదాల్లో చెల్లింపులు ఉంటాయని తెలిపారు. అలాగే ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న 350 మంది ఉద్యోగులకు జీతభత్యాల్లో వ్యత్యాసాలున్నాయని పీఆర్‌సీ అమలు కమిటీ దృష్టికి తీసుకు వెళ్లామని వివరించారు. అలాగే ఆర్‌ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత ఆరు నెలల నుంచి జీతభత్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో రెండు నెలల జీతం చెల్లించారని పేర్కొన్నారు మిగిలిన నాలుగు నెలల జీతం కూడా త్వరలోనే అందేలా చూస్తామని తెలియజేశారు.

గ్రామ గ్రామానా టీడీపీ జెండా రెపరెపలాడాలి : బాబ్జీ



మొగలిపురంలో గ్రామ కమిటీ సభ్యులతో గండి బాబ్జీ

సబ్బవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గ్రామ గ్రామానా టీడీపీ జెండా రెపరెపలాడాలని ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ అన్నారు. మొగలిపురంలో బుధవారం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. అనంతరం మొగలిపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అంగటి నానాజీ, ఉపాధ్యక్షులుగా శీరంరెడ్డి గణేశ్, వెన్నల శంకరరావు, ప్రధాన కార్యదర్శిగా గండి నరేష్, కార్యనిర్వహక కార్యదర్శిగా గండి దేముళ్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నేతలు గండి వంశీదీప్, తమరాన బంగారునాయుడు, గండి సత్యం, బైలపూడి రాంబాబు, రాజు, గండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో...

పరవాడ : మండల కేంద్రం పరవాడ టీడీపీ గ్రామ కమిటీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పార్టీ సీనియర్ నేత పైలా సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వర్రి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా పోతల మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా అనిమిరెడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అల్లంపల్లి శివ, పైలా రమణ, గుదే రాజు, కార్యదర్శులుగా కేఎస్‌వీబీ గణేశ్వరరావు, గండి రాఘవ, పైలా సత్తిబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని టీడీపీ శ్రేణులు అభినందించారు. పార్టీ నాయకులు పైలా చినఅక్కునాయుడు, పైలా బుజ్జి, పైలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభను విజయవంతం చేయండి

▸▸ టీడీపీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న తాతయ్యబాబు, చిత్రంలో పీలా గోవింద

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : అమరావతిలో మే రెండో తేదీన జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను అంతా విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతాయ్యబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఇక్కడ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి విధ్వంసానికి గురైందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి 2.0 అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. రూ.65 వేల కోట్లతో అమరావతి రూపుదిద్దుకోనుందన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శుక్రవారం ప్రధాని మోదీతో పాటు, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారన్నారు. ఈ సం దర్భంగా ఏర్పాటు కానున్న సభకు అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావా లని పిలుపునిచ్చారు. అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మోదీ సభకు అనకాపల్లి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పచ్చికూర రాము, మాదంశెట్టి నీలబాబు, శ్రీనివాసరావు, బాబి, కాశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు గండివానిపాలెంలో దుర్గమాంబ పండుగ



పరవాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పెదముషిడివాడ పంచాయతీ గండివానిపాలెంలో దుర్గమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టింది. వేకువజామున విశేష పూజలు జరిపిన అంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. రాత్రి ఏడు గంటల నుంచి పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటాయన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టికి కార్యాచరణ

▸▸ జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి



కశింకోటలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

కశింకోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : చెత్త నుంచి సంపద సృష్టించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి తెలిపారు. కశింకోటలో ఉన్న సంపద కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెల్లో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రభు త్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీలకు మరింత ఆదాయం పొందేలా కార్యాచరణ ఉంటుందని చెప్పారు. కశింకోటలో సంపద కేంద్రం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తున్నట్టు వివరించారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేస్తే దానిని సంపద కేంద్రానికి తరలించి అక్కడ సేంద్రియ ఎరువు తయారీకి వినియోగిస్తారన్నారు. ఇలా చేయడం వల్ల పంచాయతీకి ఆదాయం సమకూరి అభివృద్ధి పనులకు ఉపయోగపడుతుందని వివరించారు. సంపద కేంద్రాల పనితీరు, వర్మీ కంపోస్టు, సేంద్రియ ఎరువు తయారీపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి- కశింకోట రైల్వేస్టేషన్ల మధ్య రైలు ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్‌ఐ కేటీఆర్ లక్ష్మి తెలిపారు. అందిన సమాచారం మేరకు బుధవారం మృతదేహాన్ని పరిశీలించగా మృతుని ఎత్తు 5.6 అడుగులు ఉంటుం దన్నారు. ముఖం గుర్తు పట్టడానికి వీల్లేకుండా నుజ్జు నుజ్జు అయిందన్నారు. ఎరుపురంగు హాఫ్ హ్యాండ్ టీషర్టు, బ్లాక్ జీన్‌ప్యాంట్, బనియన్ ధరించి ఉన్నాడన్నారు. చుట్టుపక్కల గాలించినా ఆధారాలు లభ్యం కాలేదన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుర్తు తెలియని మృతదేహం

సబ్బవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అసకపల్లి శివారు సున్నంబట్టీల వద్ద జాతీయ రహదారిపై బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌ఐ పి.దివ్య సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రోడ్డు పక్కన మృతదేహం కనిపించిందన్నారు. పరిశీలించగా శరీరంపై జంధ్యం, నడుంకు టవల్ మాత్రమే ఉన్నాయన్నారు.

పైడితల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

సబ్బవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఆరిపాక శివారు లగిశెట్టిపాలెంలో పైడితల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణాకి బుధవారం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ భూమిపూజ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, వైసీపీ నేత గండి రవికుమార్, సర్పంచ్ పాలిశెట్టి పార్వతి తదితరులు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. స్థానిక పెద్దలు పాలిశెట్టి సురేష్ రాజ్, మాజీ సర్పంచ్ పాలిశెట్టి లక్ష్మి, పైడిరాజు అండిబోయిన కోటి రాజ్, బంగారయ్య, ఫల్గుణ, గొర్లి దేముడు బాబు, రెడ్డి శ్రీనివాసరావు, నూకరాజు పాల్గొన్నారు.

ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

కశింకోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ మండల మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఇక్కడ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బజారులో ఉన్న ప్రధాన రోడ్డు గుండా జాతీయ రహదారి వద్దకు చేరుకొని నిరసన చేపట్టారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్

అనకాపల్లి/నర్సీపట్నం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం బుధవారం జిల్లాలో 23 కేంద్రాల్లో నిర్వహించిన పాలిసెట్-2025కు 94 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు 9,049 మంది దరఖాస్తు చేసుకోగా 8,512 మంది (94 శాతం) హాజరయ్యారు. వీరిలో బాలురు 4,974 (95.3 శాతం), బాలికలు 3,538 (92.5 శాతం) ఉన్నారు. అనకాపల్లిలో ఏర్పాటు చేసిన 14కేంద్రాల్లో 6,216 (94.33 శాతం), నర్సీపట్నంలోని తొమ్మిది కేంద్రాల్లో 2,296 మంది (93.33 శాతం) హాజరయ్యారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాలిసెట్-2025 జిల్లా సమన్వయకర్త ఐవీఎస్ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

రిటైర్డు అదనపు ఎస్‌ఐకు సన్మానం

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఎలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న షేక్ రవీద్ బాషా బుధవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఇక్కడి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఏఎస్పీ దేవప్రసాద్ మాట్లాడుతూ షేక్ రవీద్ బాషా అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్‌కుమార్, సీఐలు లక్ష్మణమూర్తి, వెండి వెంకటరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న భక్తుల మృతిపై ఎంపీ సీఎం రమేశ్ దిగ్భ్రాంతి

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలంలోని లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో జరిగిన ప్రమాద ఘటనపై అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఓ ప్రకటనలో దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలి మృతి చెందడం దురదృష్టకరంగా పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే అధికారులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన సేవలందించాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ సంఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని, బాధిత కుటుంబాలను ఆదుకుంటుందని వివరించారు.


జనసేన కార్యాలయంలో...

కొత్తూరు : సింహాచలం కొండపై చందనోత్సవ వేడుకల్లో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు మృతి చెందడం దురదృష్టకరమని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు మృతులకు సంతాపం తెలిపారు. ప్రభుత్వం ఈ దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మృతి చెందిన వారికి నివాళులర్పించారు.

A.P. SAMAGRA SHIKSHA, ANAKAPALLI DISTRICT
DEPARTMENT OF SCHOOL EDUCATION
e-procurement Tender Notice
Tender is invited from Contractors for "Repairs to Govt. B.C. Boys Hostel at Ravulammapalem village in Sabbavaram Mandal with an estimate cost of Rs.10.00 Lakhs". Start Date : 01-05-2025 at 4 P.M. Last date: 05-05-2025 upto 3.00 P.M.
Note : Details can be viewed at https://tender.eprocurement.gov.in or Contact in person at the office of the E.E., A.P.S.S. Anakapalli District. Cell : 8978300160.
Sd/- The EXECUTIVE ENGINEER,
A.P. Samagra Shiksha, Anakapalli District



ఆదర్శమూర్తికి అశ్రునివాళులు
మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా నుండి దూరమై దైవసన్నిధికి చేరినారు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ...



కీ॥శే॥ యలమర్తి వరాహ నరసింహం గారు (పెదబాబు)
Ex. సర్పంచ్ - లంకెలపాలెం
జననం : 1-7-1931 - మరణం : 17-4-2025

కుమారులు : కోడళ్ళు:
Y.K. సత్యానందం - సరోజ
Y. వెంకటరావు - పద్మావతి
Y. చిట్టిరాజు (లేటు) - వైదేహి
Y. నరసింగరావు - సర్వలక్ష్మి

కుమార్తె : అల్లుడు :
K. చిట్టితల్లి - రామకృష్ణ

మనుమలు, మనుమరాళ్ళు
Y. వంశీకృష్ణ - ఐశ్వర్య
Y. సంతోష్‌ధీరజ్ - వైష్ణవి
Y. సాహిత్ - .....
V. సుజన - జవహర్
N. లలిత - సోమరాజ్‌గుప్త
S. సంగీత - S.V. రతన్
D. మాధవి - D.V. కిరణ్
B. సుభాషిణి - కుమార్
P. కల్పన - ఉదయ్‌కుమార్
P. సుధారాణి - గణేష్‌కుమార్
G. సంధ్యారాణి - సురేష్
K. అజయ్‌కుమార్ - ఆమని

మునిమనుమలు, మునిమనుమరాళ్ళు:
మేదాన్ష్ వరాహ, సుమంత్, వసంత్, జైదేవ్, లక్ష్మీ మానస, సరోజ, సంజన, ఆద్య, అనన్య, రిషిక్, శ్రీకర్, సహస్ర
P.V. వర్షిణి, ఇసాన్, హర్షిత్, అవియుక్త కృష్ణ

పెద్దకర్మ : తే.1-5-2025ది గురువారం లంకెలపాలెంలో గల మా స్వగృహమందు ఉదయం 9 గంటల నుండి జరుగును.

స్పెషల్ డీఎస్సీ సాధనకు కదం తొక్కిన గిరిజనం

- పాడేరులో భారీ ర్యాలీ - ఐటీడీఏ ముందు ధర్నా
- ఏజెన్సీలో టీచర్ పోస్టులన్నీ ఎస్టీలతో భర్తీకి డిమాండ్



ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న డీఎస్సీ సాధన సమితి ప్రతినిధులు,తదితరులు

పాడేరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీతో సంబంధం లేకుండా గిరిజనుల కోసం స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలనే డిమాండ్‌పై డీఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో గిరిజనులు బుధవారం కదం తొక్కారు. గిరిజన ప్రాంతంలోని టీచర్ పోస్టులను ఎస్టీ అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. స్థానిక మోదకొండమ్మ ఆలయం నుంచి అంబేడ్కర్ కూడలి మీదుగా డీఎస్సీ సాధన సమితి ప్రతినిధులు, గిరిజన నిరుద్యోగులు ర్యాలీగా ఐటీడీఏ కార్యాలయానికి చేరుకున్నారు. ఐటీడీఏ కార్యాలయం లోపలకు వెళ్లి ధర్నా చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు. దీంతో ఆందోళనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగినప్పటికీ, ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు మాత్రమే పోలీసులు అనుమతించారు. దీంతో ఆందోళనకారులు తమ డిమాండ్లపై ధర్నా చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ డి.దీనబంధు ఆధ్వర్యంలో పాడేరులో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

జీవో 3 పునరుద్ధరణతో న్యాయం

గిరిజన ప్రాంతంలోని టీచర్ పోస్టులన్నీ ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని డీఎస్సీ సాధన సమితి ప్రతినిధులు పి.అప్పలనర్స, కె.కాంతారావు, కె.రాధాకృష్ణ, తదితరులు డిమాండ్ చేశారు. జీవో: 3 రద్దు నేపథ్యంలో దానిని పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని గతేడాది జనవరి 20న అరకులోయలో జరిగిన సభలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే షెడ్యూల్ ప్రాంతంలోని టీచర్ పోస్టులను ఎస్టీతో మాత్రమే భర్తీ చేసేలా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని, ఎస్టీల కోసం ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇదే డిమాండ్‌పై మే 2న జరిగే మన్యం బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ప్రతినిధులు కోరారు. ఈ మేరకు తమ డిమాండ్లపై ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌వో కేంద్ర కమిటీ ప్రతినిధి ఎస్.మాణిక్యం, సీపీఎం నేతలు, డీఎస్సీ సాధన సమితి ప్రతినిధులు కిల్లో సురేంద్ర, దీసరి గంగరాజు, ధర్మన్నపడాల్, టి.కృష్ణారావు, పి.దేముడు, కె.సుబ్రహ్మణ్యం, వి.నాగేశ్వరరావు, దాసు, సింహాద్రి, అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. జనాలకు అవస్థలు



హుకుంపేటలో కురుస్తున్న వర్షం

హుకుంపేట ఏప్రిల్ 30 ఆంధ్రజ్యోతి; మండలంలో మంగళవారం రాత్రి భారీ వ ర్షం కురిసింది. దీంతో హుకుంపేట ప్రధాన మార్గంలో ఉన్న తూరాయిచెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మళ్లీ బుధవారం మధ్యాహ్నం 3 నుంచి 4గంటల వరకు భారీ వర్షం పడింది. మండల కేంద్రానికి వచ్చిన పలువురు గిరిజనులు, వ్యాపారులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. రోడ్లు చిత్తచిత్తడిగా మారాయి. డ్రైనేజీలు నుంచి వర్షం నీరు రోడ్లపై ప్రవహించింది.

చింతపల్లి, జీకేవీధి మండలాల్లో అంధకారం

చింతపల్లి: గాలి, వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చింతపల్లి, జీకేవీధి మండలాల ప్రజలు అంధకారం నెలకొంది. కొన్ని రోజులుగా వర్షం పడిన ప్రతిసారీ ఈ రెండు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నది. బుధవారం నర్సీపట్నం పరిసరాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో నర్సీపట్నం డిగ్రీ కళాశాల సమీపంలో చింతపల్లి 33కేవీ విద్యుత్‌లైన్‌పై వెదురు కొమ్మలు పడిపోయాయి. ప్రస్తుతం ఈపీడీసీఎల్ సిబ్బంది ఈ కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నారు. కాగా, చింతపల్లి, జీకేవీధి మండలాలకు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆదివాసీలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.



నర్సీపట్నం డిగ్రీ కళాశాల సమీపంలో విద్యుత్ తీగలపై పడిన వెదురుకొమ్మలు

ముంచంగిపుట్టులో...

ముంచంగిపుట్టు: మండల పరిధిలో మంగళవారం అర్ధరాత్రి భారీ ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల రహదారులపై నుంచి వరదనీరు ప్రవహించింది. మట్టి రహదారులు బురదమయంగా మారాయి. వాగులు వంకలు వరదనీటితో ఉధృతంగా ప్రవహించాయి. ఈదురుగాలులకు పలు చోట్ల చెట్టుకొమ్మలు విరిగి పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గత రెండు రోజులుగా రాత్రి వేళలో భారీ వర్షం కురుస్తుంది.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై జరిమానా



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

పాడేరురూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించినట్టు ఈవో పీఆర్‌డీ ఆర్‌వీఎస్ రమేశ్ తెలిపారు. కలెక్టర్ ఏఎస్.దినేశ్ కుమార్ ఆదేశాల మేరకు పాడేరు పంచాయతీలో ప్లాస్టిక్ వినియోగ నిషేదంపై గత రెండు నెలలుగా విస్తృత ప్రచారం చేపట్టినప్పటికీ కొంత మంది వ్యాపారులు వాటి వినియోగాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఈ స్థితిలో బుధవారం పలు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలను చేపట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న 11 షాపుల యజమానులకు రూ. 100 నుంచి రూ. 500 వరకు జరిమానా విధించామన్నారు. మరో సారి పట్టుబడితే రూ. 500 నుంచి రూ. 1000 వరకు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



అమ్మవారు

చింతపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ముత్యాల మ్మ ఆలయం 10వ వార్షికోత్సవం గురువారం నిర్వహిం చనున్నారు. ఏటా మే ఒకటో తేదీన ఆలయం వార్షికోత్సవాన్ని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రాధ దంపతులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మాజీ మంత్రి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ నాయకుడు పసుపులేటి వినాయకరావు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక అర్చనలు, కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం అమ్మవారికి భక్తులు సారెను సమర్పిస్తామన్నారు. అమ్మవారి పాదాలను పల్లకిలో పురవీధుల్లో ఊరేగిస్తామన్నారు. మధ్యాహ్నం భక్తుల అన్నసమారాధన ఏర్పాటు చేశామన్నారు.

కొత్తవీధి, తీములగుంటలకు తాగునీటి పథకాలు మంజూరు



బోర్‌వెల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ కాసులమ్మ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వంచుల పంచాయతీ కొత్తవీధి, తీములగుంట గ్రామాల్లో సౌర విద్యుత్ తాగు నీటి పథకాలు మంజూరైనట్టు స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ తెలిపారు. బుధవారం ఈ మేరకు రెండు గ్రామాల్లో బోర్‌వెల్స్ నిర్మించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్తవీధి, తీ ములగుంట గ్రామాల్లో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ స్థితిలో ప్రభుత్వం సౌర విద్యుత్ రక్షిత మంచి నీటి పథకాలు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పొత్తూరు గంగరాజు, వంతల చిలకమ్మ పాల్గొన్నారు.

'చెక్‌డ్యామ్ నిర్మాణ బిల్లులు చెల్లించాలి'

అనంతగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):మండలంలో గత ఐదు నెలల క్రితం చేపట్టిన పలు గ్రామాల్లో నిర్మించిన చెక్ డ్యామ్ నిర్మాణ బిల్లులను సంబంధిత కాం ట్రాక్టర్లకు మంజూరు చేయాలని టీడీపీ యువజన నాయకుడు పాంగి బాబీ తెలిపారు. అనంతగిరి, తాటిగుడ, కంటిపురం, గుమ్మ, కొత్తూరు, సరియాపల్లి, వాలసీ, మేడపర్తి చెక్‌డ్యామ్ పనులు త్వరితగతిన పూర్తిచేశారని, అయినా బిల్లులివ్వడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి, తగు చర్యలు చేపట్టాలని కోరారు.

పీవీటీజీలకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

అనంతగిరి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 పంచాయతీల్లో 548 పీవీటీజీలకు ఆధార్‌కార్డుల మంజూరుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్టు స్థానిక ఎంపీడీవో ఏవీవీ.కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులవినియోగించుకోవాలనికోరారు. జనన ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఐటీడీఏ వద్ద ధర్నా



ఐటీడీఏ వద్ద నిరసన తెలుపుతున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

పాడేరురూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఎన్‌హెచ్‌ఎం ద్వారా విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద ఏపీఎంసీఏ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఆరేళ్లగా ఎంఎల్‌హెచ్‌పీలు, సీహెచ్‌వోల సర్వీసను రెగ్యులైజేషన్ కాలేదన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఆరేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సీహెచ్‌వోలను రెగ్యులర్ చేయాల్సి ఉందన్నారు. ఎన్‌ఎంహెచ్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరపాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, ఈపీఎఫ్‌వో పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దెబకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నిర్దిష్టమైన జాబ్‌చార్ట్ అందించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుంచి సీహెచ్‌వోలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించక పోవడం విచారకమన్నారు. ఈ స్థితిలో ఈ నెల 15వ తేదీ నుంచి మండల పరిధిలోని పీహెచ్‌సీల వద్ద శాంతియుత ని రసనలు చేపట్టామన్నారు. 19వ తేదీన ఐటీడీఏ వద్ద ఆందోళన నిర్వహించామమన్నా రు. అధికారులు స్పందించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు 297 మంది ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజును ఏపీఎంసీఏ జిల్లా నాయకులు కలసి వినతిపత్రం అందించారు.

స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం వినతి



టీడీపీ అధ్యక్షుడు పల్లాకు వినతిపత్రమిస్తున్న జనసేన నేత గంగులయ్య

పాడేరురూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్. వంపూరి గంగులయ్య మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో 3ను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదా త్వరితగతిన ప్రత్యామ్నాయం చూపాలని కోరానన్నారు. ఈ విషయం మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్తానని పల్లా శ్రీనివాసరావు తెలిపారన్నారు. గిరిజన హక్కులు ఉల్లంఘనకు గురవుతుందని తెలిసినా నాటి ఎస్టీ కమిషన్ గాని, ఎస్టీ కమిషన్ సభ్యులు గాని వైసీపీ ఐదేళ్ల పాలనలో దాని ఊసేఎత్తలేదన్నారు.

కొయ్యూరులో 36.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

పాడేరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పొగమంచు, వర్షాలు కురుస్తున్నా ఏజెన్సీలో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు కానరావడం లేదు. దీంతో బుధవారం సైతం గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగాయి. పగలంతా తీవ్రంగానే ఎండకాసింది. అయితే సాయంత్రం కాస్తా ఆకాశం మబ్బులు పట్టినప్పటికీ జిల్లా కేంద్రం పాడేరులో వర్షం కురవలేదు. అలాగే, మంగళవారం అర్ధరాత్రి మాత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. బుధవారం కొయ్యూరులో 36.4 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా పాడేరులో 35.9, పెదబయలులో 35.1, ముంచంగిపుట్టులో 34.5, డుంబ్రిగుడలో 33.9, అరకులోయలో, జీకేవీధిలో 33.1, చింతపల్లిలో 32.8, జి.మాడుగుల 32.7, అనంతగిరిలో 31.7, హుకుంపేటలో 30.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జన సైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



క్రియాశీలక కిట్లతో జనసైనికులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆర్.శ్రావణ్‌కుమార్ బుధవారం జనసైనికులకు క్రియాశీలక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు భరోసాగా ఈ సభ్యత్వ కిట్లను పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి చెట్టి చిరంజీవి, ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి ముల్లంగి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కె.చందు, ఎం.సూర్యనారాయణ(సూర్య), ప్రధాన కార్యదర్శులు జి.సతీష్ కుమార్, పి.మురళి, కార్యదర్శులు సింహాద్రి, గంగోలి పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

పాడేరురూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాడేరు డివిజన్‌లోని ఐదు మండలాల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ల ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో మే 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎస్ఎం అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జి.మాడుగుల సబ్‌స్టేషన్ పరిధిలోని జి.మాడుగుల, పాత జి.మాడుగుల, జి.మాడుగుల కొత్తూరు, గాంధీనగర్, అరకు సబ్ స్టేషన్ పరిధిలోని సొంపి, మాడగడ, శిరగం, సుంకరమెట్ట, కొత్తభల్లుగూడ గ్రామాలకు, పెదబయలు సబ్‌స్టేషన్‌లోని రూడకోట, తమరాడ, వడ్డేపుట్టు, బొంగరం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. డుంబ్రిగూడ సబ్ స్టేషన్‌లో సాగర, గసబ, కొల్లాపుట్టు, కురిడి గ్రామాలకు, కొయ్యూరు సెక్షన్‌లోని కేడీపేట సబ్ స్టేషన్ పరిధి తోటలూరు, కితలోవ, కొప్పుకొండ, వైఎన్.పాకలు, బోయుట కొత్తవీధి గ్రామాలకు, దారకొండ సబ్‌స్టేషన్ పరిధిలోని దారకొండ, ధర్మాపురం, పీటరాయి, అగ్రహారం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

'మన్యం బంద్ విజయవంతం చేయాలి'

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ నోటిఫికేషన్‌లో గిరిజన అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై మే 2న తలపెట్టిన మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని గిరిజన ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల కన్వీనర్ మినుముల సుధీర్ కుమార్ అన్నారు. నిరుద్యోగులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులతో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు స్పెషల్ డీఎస్సీ విడుదల చేయాలని, 100 శాతం ఉద్యోగాలు ఆదివాసీల చేతనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం.ఎం.శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కె.త్రినాథ్, సాధన సమితి నేతలు పవన్, రమేశ్, లైకోన్, శ్రావణ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ శుక్రవారం నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని డీఎల్‌వో జిల్లా ప్రధాన కార్యదర్శి కిల్లో మనోజ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉ ద్యోగాలు శతశాతం ఆదివాసీలతోనే భర్తీ చేయాలన్నారు. జీవో 3 అమలులోలేకపోవడం వల్ల ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జీవోకు ప్రత్యామ్నయంగా ఆర్డినెన్సు తీసుకొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

మోదకొండమ్మ పండగకు విరాళాలు



రూ. లక్ష విరాళాలు అందిస్తున్న ఎంఈఓలు చెల్లయ్య, ఈశ్వరరావు, ఉపాధ్యాయులు

హుకుంపేట ఏప్రిల్ 30 ఆంధ్రజ్యోతి; స్థానిక మోదకొండమ్మ తల్లి పండగ మే4 నుంచి 6వతేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవ కమిటీ విరాళాలు సేకరిస్తోంది. బుధవారం ఎంఈవోలు చెల్లయ్య, ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులనుంచి నుంచి సేకరించిన రూ. లక్ష విరాళంగా అందించారు.మండలంలోని పంచాయతీరాజ్ శాఖ ఈఈ తమర్బ కొండయ్య పడాల్ తన సొంత నిధులనుంచి రూ. లక్ష అందించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ రజని 15 ఆశ్రమ పాఠశాలు ఉపాధ్యాయులు , వార్డెన్లు,ఇతర శాఖల అధికారులు, నాయకులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు విరాళాలు అందిస్తున్నారు.

వైద్య శిబిరాలు

హుకుంపేట ఏప్రిల్ 30 ఆంధ్రజ్యోతి ; మండలంలోని భీమవరం అండిభ సచివాలయాల్లో వైద్య ఆరోగ్య శాఖ విస్తరణ అధికారి కోడా మహేశ్ అధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. బీపీ, షుగర్, జ్వరాలు తనిఖీ చేశారు. జ్వరం వస్తే వెంటనే వైద్య సిబ్బందిని సం ప్రదించాలని కోరారు. వైద్య సిబ్బంది భాస్కర్, ఏఎన్ఎం అతులత ఆశవర్కలు పాల్గొన్నారు.

చింతపల్లిలో పాలీసెట్‌కు 328 మంది హాజరు

చింతపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలిసెట్ పరీక్ష జరిగింది. చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, జి.మాడుగల మండలాలకు చెందిన 328మంది విద్యార్థినీ, విద్యార్థులు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాశారు. పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్‌గా హెచ్ఎం అప్పారావు, అ సిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్‌గా ఊలం వీరభద్రరావు వ్యవహరించారు.

తోకరాయి గిరిజనులకు పునరావాసం: తహసీల్దార్



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి/సీలేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వరద వల్ల గృహాలు, వ్యవసాయ భూములను నష్టపోయిన తోకరాయి గిరిజనులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక తహసీల్దార్ టి. రామకృష్ణ అన్నారు. బుధవారం చౌడురాయి గ్రామంలో తోకరాయి గిరిజనులకు భూములు కేటాయించేందుకు రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబరులో కురిసిన వర్షాలకు తోకరాయి గ్రామంపై కొండచరియలు విరుచుకుపడ్డాయన్నారు. దీంతో గిరిజనులు గృహాలను కోల్పోవాల్సివచ్చిందన్నారు. వ్యవసాయ భూములపై బండరాళ్లు, వృక్షశకలాలు పేరుకుపోయాయన్నారు. ఈ స్థితిలో గిరిజనులకు పునరావాసం కల్పనపై కలెక్టర్ దినేశ్ కుమార్ ఇటీవల గ్రామాన్ని సందర్శించారన్నారు. ఆయన ఆదేశాలతో తోకరాయి గిరిజనులకు చౌడురాయి గ్రామంలో ఎత్తైన ప్రాంతంలో గృహాల నిర్మాణానికి ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే, సర్వే నిర్వహించి గ్రామంలోని బాధితులకు భూములు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్ పాల్గొన్నారు.

సజావుగా పాలీసెట్



పాలిసెట్ ప్రవేశ పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు

పాడేరురూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో కోర్సులో ప్రవేశాల కోసం బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షల్లో 73.37 శాతం విద్యార్థులు హాజరైనట్టు జిల్లా కో-ఆర్డినేటర్, జీఎంఆర్ పాలిటెక్నిక్ పాడేరు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె. సుజాత తెలిపారు. జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో 2,441 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1,791 మంది 73.37 శాతం మంది మాత్రమే రాశారని, మిగిలిన 650 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు ఆమె తెలిపారు. పాడేరులో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 250 మందికి 183 మంది హాజరుకాగా 67 మంది గైర్హాజరయ్యారని, తలారిసింగి కేంద్రంలో 240 మందికి 166 మంది హాజరుకాగా 74 మంది గైర్హాజరయ్యారని, ఏపీఆర్ పాఠశాల్లో 240 మందికి 175 మంది హాజరుకాగా 65 మంది, ఏపీఆర్ కళాశాల కేంద్రంలో 240 మందికి 166 మంది హాజరుకాగా, 74 మంది, శ్రీకృష్ణాపురం కేంద్రంలో 191 మందికి 137 మంది హాజరుకాగా 54 మంది, లోచలిపుట్టు పరీక్ష కేంద్రంలో 156 మందికి 96 మంది హాజరుకాగా, 60 మంది గైర్హాజరయ్యారన్నారు. అలాగే, చింతపల్లిలో 328 మందికి 255 మంది హాజరుకాగా 73 మంది గైర్హాజరయ్యారని, రంపచోడవరంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 386 మందికి 252 మంది హాజరుకాగా 134 మంది, చింతూరులో 115 మందికి 94 మంది హాజరుకాగా 21 మంది గైర్హాజరైనట్టు చెప్పారు. ఏటపాక కేంద్రంలో 295 మంది విద్యార్థులకు గాను 267 మంది హాజరుకాగా 28 మంది గైర్హాజరైనట్టు చెప్పారు.

రంగురాళ్ల తవ్వకాలు జరిపితే కేసులు: డీఎఫ్‌వో



దొడ్డిగొంద రంగురాళ్ల క్వారీ వద్ద గొయ్యిని కాంక్రీట్‌తో పూడ్చి వేస్తున్న అటవీశాఖ ఉద్యోగులు

చింతపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రంగురాళ్ల క్వారీల్లో తవ్వకాలు జరిపితే కూలీలు, వ్యాపారులపై కేసులు పెడతామని స్థానిక డివిజనల్ ఫారెస్టు అధికారి వై.వెంకట నరసింహరావు హెచ్చరించారు. బుధవారం చింతపల్లి రేంజ్ పరిధిలోని దొడ్డిగొంద రంగురాళ్ల క్వారీని కాంక్రీట్‌తో పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సిగినాపల్లి, దొడ్డిగొంద, సత్యవరం, మేడూరు, గుర్రాళ్లగొంది రంగురాళ్ల క్వారీలు ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తుండడంతో రంగురాళ్ల వ్యాపారులు తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దొడ్డిగొంద క్వారీలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నించారని తెలిపారు. వెంటనే అప్రమత్తమైన అటవీశాఖ ఉద్యోగులు క్వారీని పరిశీలించి తవ్వకాలు జరిపేందుకు తీసిన గొయ్యిని కాంక్రీట్‌తో పూడ్చివేశారన్నారు. రంగురాళ్ల క్వారీలు పూర్తిగా నిషేధించామని, క్వారీల వద్దకు ప్రజలు వెళ్లరాదన్నారు. క్వారీలపై ప్రత్యేక నిఘా పెట్టామని, టాస్క్‌ఫోర్సు, బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ ఫోర్సుతో పాటు అటవీశాఖ ఉద్యోగులు 24 గంటలు గస్తీ నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో క్వారీల వద్ద తవ్వకాలు జరిపిన వ్యాపారులు, కూలీలపై నిఘా పెట్టామన్నారు. క్వారీల వద్ద కూలీలు తవ్వకాలు నిర్వహించినా, వ్యాపారులు ప్రోత్సహించినా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వన్యప్రాణులను వేటాడినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి బి.అప్పారావు, అటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త బసవన్న: కలెక్టర్



కలెక్టరేట్‌లో నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్, తదితరులు

పాడేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సంఘ సంస్కర్త బసవేశ్వరుడు (బసవన్న) జయంతిని కలెక్టరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్, డీఆర్‌వో కె.పద్మావతి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బసవన్న జాతికి చేసి సేవలను కలెక్టర్ కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏపీవో ప్రభాకరరావు సేవలు స్ఫూర్తిదాయకం



ప్రభాకరరావు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

పాడేరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ఏపీవో వీఎస్ ప్రభాకరరావు సేవలు స్ఫూర్తిదాయకమని డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ ఎల్.రజని అన్నారు. పదవీ విరమణ చేసిన ప్రభాకరరావుకు ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈసందర్భంగా ఏపీవో ప్రభాకరరావు దంపతులను సత్కరించారు. ఐటీడీఏ ఏవో హేమలత, అకౌంట్స్ అధికారి శ్రీనివాస్‌కుమార్, సెరికల్చర్ అధికారి అప్పారావు, మైక్రో ఇరిగేషన్ పీడీ రహీమ్, ట్రైకార్ అసిస్టెంట్ ఎస్.సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.


నర్సీపట్నంలోని కృష్ణాపురంలో పడుతున్న వర్షం

ఈదురుగాలులతో మోస్తరు వర్షం

నర్సీపట్నం/చోడవరం/కృష్ణాదేవిపేట/మాకవరపాలెం/రావికమతం/దేవరాపల్లి/చీడికాడ/మాడుగుల రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో బుధవారం మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ఈదురుగాలులతో వాన పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నర్సీపట్నం, కృష్ణాపురం, నాతవరం మండలంలోని బెండపూడిలో మధ్యాహ్నం వరకు ఎండ తీవ్ర తతో అల్లాడిన ప్రజలు, సాయంత్రం పడిన వానకు ఉపశమనం పొందారు. చోడవరం మండలంలో మధ్యాహ్నం వరకు ఎండ కాసినప్పటికీ, మూడు గంటల సమయంలో వాతావరణం మారిపోయింది. అర గంట పాటు జల్లులతో కూడిన వర్షం కురిసింది. కాగా బుధవారం తెల్ల వారుఝాముున కూడా మండలంలో వర్షం కురిసింది. గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేట, లింగంపేట, విప్పలపాలెం, ఏఎల్‌పురం, చోద్యం, నాగాపురం, కొంగసింగి గ్రామాల్లో బుధవారం మోస్తర వర్షం పడింది. వారంరోజులుగా ఎండతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశవనం కలిగింది. మాడుగుల మండలంలోని పలు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. మాకవరపాలెం మండలంలో ఉదయం నుంచి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో చల్లగాలులతో వర్షం పడింది. దీంతో ప్రజలు ఒక్కసంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ వర్షం కూరగాయల పంటలకు, సరుగుడు తోటలకు ఉపయోగకరమంగా ఉంటుందని రైతులు చెప్పారు. రావికమతం మండలంలో ఈదురగాలులతో వర్షం కురిసింది. పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. రావికమతం భవిత కేంద్రం వద్ద చెట్టు కొమ్మ విరిగి పడింది. నిత్యం ప్రజలు, వాహనాలతో రద్దీగా ఉన్న ప్రదేశంలో చెట్టు కొమ్మ విరిగిపడే సమయంలో ఏమీ జరగకపోవడంతో ఊపిరి తీసుకున్నారు. కాగా విద్యుత్ శాఖ సిబ్బంది కొమ్మలను తొలగించి సరఫరాను పునరుద్ధరించారు. దేవరాపల్లి మండలంలో పలు చోట్ల మోస్తరు వర్షం పడింది. ఎండలు మండే సమయంలో వర్షం పడడంతో వాతావరణం చల్లబడింది. చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో వర్షం పడింది. కోనాం శివారు గుంటుకొత్తూరు సమీపంలో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలమట్టమయమయ్యాయి. దీంతో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు సరఫరా పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

రాజు, బత్తులను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్


రాజు, బత్తుల తాతయ్యబాబుతో డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ

చోడవరం/బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన కోట్ని బాలాజీ బుధవారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంతో నమ్మకంతో అప్పగించిన చైర్మన్ పదవిని సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందరర్భంగా కోట్ని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దూది రాజేశ్, దొండా నానాజీ, వడ్డాది హైస్కూల్ చైర్మన్ కె.రమణ పాల్గొన్నారు

రాజులబాబు ఆలయ ప్రారంభోత్సవం

నాతవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపల్లి గ్రామంలో రాజులబాబు ఆలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఆలయ ప్రారంభోత్సవంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణీ చింతకాయల పద్మావతి,సర్పంచ్ కాళ్ళ సరస్వతి మాజీ సర్పంచ్ పారుపల్లి వెంకటరమణ, పారుపల్లి చిన్నా పంచాడ సన్యాసియ్య, పోస్టు మాస్టారు పాల్గొన్నారు అనంతరం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

▸▸ లియాఫీ పొలిటికల్ లైజనింగ్ అధికారి గజపతిరావు

చోడవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఏజెంట్లు, పాలసీదారుల ప్రయోజనాల కోసం లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(లియాఫీ) పనిచేస్తుందన్నారు. లియాఫీ పొలిటికల్ లైజనింగ్ అధికారి ఎన్.గజపతిరావు తెలిపారు. బుధవారం స్థానిక కల్యాణ మండపంలో చోడవరం బ్రాంచి ఎల్ఐసీ ఏజెంట్ల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏజెంట్ల సమస్యలపైనా, పాలసీదారుల ప్రయోజనాలకు భంగం కలగకుండా సంస్థ ముందుంటుందన్నారు. ఈ సమావేశంలో విశాఖ డివిజన్ లియాఫీ అధ్యక్షుడు తిరమలరావు తదితరులు మాట్లాడారు. సీనియర్ ఎల్ ఐసీ ఏజెంట్ గూనూరు వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏజెంట్లు పి.సురేష్‌కుమార్, చండేశ్వరరావు, శ్రీనివాసరావు, జగన్, ఎల్ఐసీ బీఎం శ్రీనివాసరావు, ఏబీఎం పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు పెండ్లిరాట


వేంకటేశ్వరస్వామి కల్యాణ రాట వేస్తున్న భక్తులు

చోడవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాలకు బుధవారం పెళ్లిరాట వేశారు. ఉదయం ఆలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వింజమూరి శంకర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు డి.వెంకట అప్పారావు, నాయకులు ఎస్.కోటేశ్వరరావు, పప్పు శ్రీనివాసరావు, ఎలకా మల్లిబాబు, ఉపాధ్యాయుల శ్రీనివాస్, విస్సు, మహిళా సభ్యులు భక్తులతో పాటు అర్చకులు శాంతారామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభను జయప్రదం చేయండి

▸▸ టీడీపీ శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు పిలుపు

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : అమరావతిలో మే రెండో తేదీన జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను అంతా విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతాయ్యబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఇక్కడ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి విధ్వంసానికి గురైందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి 2.0 అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. రూ.65 వేల కోట్లతో అమరావతి రూపుదిద్దుకోనుందన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభానికి శుక్రవారం ప్రధాని మోదీతో పాటు, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారన్నారు. సభకు అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

వాడివేడిగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ట్రాఫిక్, బెల్ట్‌షాపుల సమస్యలపై సభ్యుల నిలదీత

కార్లు కంటే టిప్పర్లు ఎక్కువ తిరుగుతున్నాయని సెటైర్లు


సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

నర్సీపట్నం/మాకవరపాలెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కౌన్సిల్ సమావేశం వాడవేడిగా సాగింది. ట్రాఫిక్, దుకాణాల సమస్యలపై అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. కార్లు కంటే రాయి టిప్పర్లు ఎక్కువ తిరుగుతున్నాయని సెటైర్లు వేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ముందుగా పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన పర్యాటకులకు, సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా స్వామివారి నిజరూప దర్శనం కోసం క్యూలో ఉండి గోడ కూలి చనిపోయిన భక్తులకు నివాళులర్పించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి అజెండా అంశాలను చదివి వినిపించారు. 26వ వార్డు టీడీపీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో పురపాలక సంఘంలో అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ21 కోట్లు మంజూరు చేయించారఅన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వీఎంఆర్డీఏ నుంచి కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే మంజూరు చేయించారని, మిగిలినవి 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చినవేనని చెప్పారు. దీంతో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. టీడీపీ కౌన్సిలర్ పద్మావతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మునిసిపాలిటీ నిధులు వైసీపీ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం చేతకాకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయని విమర్శించారు. స్పీకర్ చొరవ తీసుకొని ఆ నిధులు వెనక్కి రప్పించారన్నారు. వైసీపీ కౌన్సిలర్ సిరసపల్లి నరసింహ పాపారావు మాట్లాడుతూ నర్సీపట్నంలో బెల్టు షాపుల వద్ద మద్యం విక్రయాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. జనసేన కౌన్సిలర్ అద్దెపల్లి సౌజన్య మాట్లాడుతూ పట్టణంలోని మెయిన్ రోడ్డులో కార్లు, బస్సులు కంటే నల్లరాయి లోడుతో టిప్పర్లు ఎక్కువగా తిరుగుతున్నాయన్నారు. పరిమితికి మించి అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్లను చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. 28వ వార్డు టీడీపీ కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ బస్సుల కారణంగా పాతవీర్రాజు థియేటర్, బంగార్రాజు థియేటర్ రోడ్లలో ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ట్రాఫిక్ నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. 11వ వార్డు వైసీపీ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం మాట్లాడుతూ వార్డులో విద్యుత్ స్థంబాలు అవసరమని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో అధిక ఆదాయం

▸▸ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి


పాల కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చీడికాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని తునివలస శివారు వింటిపాలెం గ్రామంలో రూ.6.86 లక్షలతో నిర్మించిన భవనాన్ని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందబాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం కన్నా పాడి పరిశ్రమతో మరింత ఆదాయం పెరుగుతుందన్నారు. సాగునీరు అందే ప్రాంతాల్లో కన్నా మెట్ట ప్రాంతాల్లో పాడి పరిశ్రమతోనే రైతులకు అధిక ఆదాయం వస్తుందన్నారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందరావు మాట్లాడుతూ పాడిరైతుల కోసం ఆవులు, గేదెలు కొనుగోలుకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామన్నారు. గ్రావెల్ రోడ్డుకు ప్రతిపాదనలు ఇచ్చిన గ్రామాలకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పశువుల పాకలకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయించాలని పలువురు రైతులు ఎమ్మెల్యేను కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్లు శీరంరెడ్డి సూర్యనారాయణ, గేదెల సత్యనారాయణ, ఎంపీపీ కురచా జయమ్మ, సర్పంచ్ పడాల హైమ, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, టీడీపీ నాయకులు పోతల చిన్నంనాయుడు, గండి ముసలినాయుడు, రెడ్డి సన్యాసినాయుడు, పంచాడ దాలెంనాయుడు, బీళ్ల కోటేశ్వరరావు, పేరపు కొండబాబు, కొట్యాడ చిన్నంనాయుడు పాల్గొన్నారు. అంతకు ముందు వింటిపాలెంలో జరిగిన అభయాంజ నేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే, విశాఖ డెయిరీ చైర్మన్ పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కోలాటాలు, ఎడ్ల పరుగు పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

'ప్రజా సేవకులకు ఎప్పుడూ గుర్తింపు'

రోలుగుంట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అంకితభావంతో ప్రజలకు సేవ చేసిన వారిని ఎన్నటికీ గుర్తింపు ఉంటుందని ఎంపీడీవో నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ నూకరాజుకు ఘనంగా సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవోపీఆర్డీ అందించిన సేవలను ప్రశంసించారు. ఉద్యోగులు ప్రజలకు సేవ చేసే సేవా సేవాభావాన్ని అలవర్చుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

రావికమతం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సైకిల్ మెకానిక్ రాపర్తి శ్రీను కుటుంబానికి అనకాపల్లికి చెందిన పీఎస్ఎన్ సైకిల్ షాపు నిర్వాహకులు రూ.6 లక్షల ఆర్థిక సాయం అందించారు. మట్టవానిపాలెం గ్రామానికి చెందిన శ్రీను అనకాపల్లిలో పీఎస్ఎన్ షాపులో సైకిల్ మెకానిక్‌గా పనిచేసేవాడు. ఈ నెల 19న రాత్రి పని ముగించుకుని స్వగ్రామం మట్టవానిపాలెం వస్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మైచర్ల నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కరణం అప్పారావు, మాజీ ఎంపీటీసీ రాపర్తి అప్పలనర్సమ్మ, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఎలమంచిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెలలో జరగనున్న కుమార్తె వివాహ శుభలేఖలు బంధువులకు ఇచ్చి ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. మండలంలోని మర్రిబంద జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలివి... బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రైస్‌పేటకు చెందిన నక్కా నక్కా వెంకటేష్ (35), అనుపోజు బాబీ బావ బావమరుదులు. బాబీ కుమార్తెకు వచ్చే నెలలో వివాహం నిశ్చయం కావడంతో శుభలేఖలు విశాఖలోని బంధువులకు ఇచ్చి తిరిగి రామచంద్రాపురం బైక్‌పై వెళ్తుండగా, మర్రిబంద సమీపంలో ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కన డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ పోలీసులు, ఎన్‌హెచ్-5 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు గుర్తించారు. తీవ్ర గాయాలైన బాబీని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. మృతుడు వెంకటేష్ బంగారం పని చేస్తుంటారని, భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మృత దేహాన్ని ఎలమంచిలి ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి- కశింకోట రైల్వేస్టేషన్ల మధ్య రైలు ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు జీఆర్పీ ఎస్ఐ కేటీఆర్ లక్ష్మి తెలిపారు. అందిన సమాచారం మేరకు బుధవారం మృతదేహాన్ని పరిశీలించగా మృతుని ఎత్తు 5.6 అడుగులు ఉంటుం దన్నారు. ముఖం గుర్తు పట్టడానికి వీల్లేకుండా నుజ్జు నుజ్జు అయిందన్నారు. ఎరుపురంగు హాఫ్ హ్యాండ్ టీషర్టు, బ్లాక్ జీన్‌ఫ్యాంట్, బనియన్ ధరించి ఉన్నాడన్నారు. చుట్టుపక్కల గాలించినా ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు 73820 58996 నంబరులో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సబ్బవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అసకపల్లి శివారు సున్నం బట్టీల వద్ద జాతీయ రహదారిపై బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ పి.దివ్య సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసు పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రోడ్డు పక్కన మృతదేహం కనిపించిందన్నారు. పరిశీలించగా శరీరంపై జంధ్యం, నడుంకు టవల్ మాత్రమే ఉన్నాయన్నారు. పరిసరాలను ఆధారంగా చూస్తే ఎండ ధాటికి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నామన్నారు.

హైడ్రో పవర్ ప్లాంటు నోటిఫికేషన్ రద్దు చేయాలని గిరిజనుల నిరసన


నోటిఫికేషన్ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న గిరిజనులు

దేవరాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చింతలపూడి పంచాయతీ సమీపంలో హైడ్రో పవర్ ప్లాంటు నిర్మాణం కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం గిరిజనులు నిరసన తెలిపారు. చింతలపూడి పంచాయతీ సమ్మెదలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడవి బాట పట్టడం మంచిదేగాని, గిరిజన బతుకులు బుగ్గిపాలు చేసే అనుమతులు ఇవ్వరాదన్నారు. చింతలపూడి పంచాయతీ శారదానదిపై వేపాడ మండలం మారిక వద్ద 30 సర్వే నంబరు 213 ఎకరాలు తీసుకొని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. వెంటనే విరమించుకోకపోతే ఉద్యమ బాట పడతామని వారు హెచ్చరించారు.

డీసీసీబీ బ్రాంచి ఆవరణలో చలివేంద్రం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ బీఎం దుర్గాప్రసాద్

రావికమతం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచి వద్ద బ్రాంచి మేనేజర్ దుర్గాప్రసాద్ చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాంచికి వచ్చే ఖాతాదారులతో పాటు బీఎస్ మెయిన్ రోడ్డు మీదుగా వెళ్లే వారికి ఈ చలివేంద్రం దోహద పడుతోందన్నారు. మే, జూన్ రెండు నెలల పాటు ఈ చలివేంద్రం కొనసాగుతోందన్నారు. తొలి రోజు మజ్జిగ పంపిణీ చేశామని, ఆపై రోజు (మినరల్ వాటర్) మంచి నీరును అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది, సీపీసీఎస్ సంఘాల సిఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వరప్రసాద్



వరప్రసాద్‌ను సన్మానించిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అక్షర స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వరప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత వరప్రసాద్ మాట్లాడుతూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో పర్యటించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తామని అయన చెప్పారు.

పాలిసెట్‌కు 94 శాతం హాజరు

జిల్లాలో 23 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

9,049 మంది అభ్యర్థులు..8,512 మంది పరీక్షకు హాజరు

అనకాపల్లి/నర్సీపట్నం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం బుధవారం జిల్లాలో 23 కేంద్రాల్లో నిర్వహించిన పాలిసెట్-2025కు 94 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు 9,049 మంది దరఖాస్తు చేసుకోగా 8,512 మంది (94 శాతం) హాజరయ్యారు. వీరిలో బాలురు 4,974 (95.3 శాతం), బాలికలు 3,538 (92.5 శాతం) వున్నారు. అనకాపల్లిలో ఏర్పాటు చేసిన 14 కేంద్రాల్లో 6,216 (94.33 శాతం), నర్సీపట్నంలోని తొమ్మిది కేంద్రాల్లో 2,296 మంది (93.33 శాతం) హాజరయ్యారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాలిసెట్-2025 జిల్లా సమన్వయకర్త ఐవీఎస్ఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

మెప్మా అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన

▸▸ రూ.46,800 విలువైన సురకులు విక్రయాలు

నర్సీపట్నం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌కు మంచి స్పందన లభించింది. ఎస్‌హెచ్‌జీ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులలో బుధవారం అర్బన్ మార్కెట్ నిర్వహించారు. మగ్గంతో నేచిన చీరలు, క్లాత్ బ్యాగులు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, తినుబండారాలు, రూ.46,800 విలువ గల సరకులు విక్రయించారు. మునిసిపల్ కమిషనర్ జంపా సురేంద్ర మార్కెట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీవో రమాదేవి, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు

నర్సీపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బలిఘట్టంలోని రమా సహిత సత్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారు. సాయంత్రం అన్నవరం దేవస్థానం వేద పండితులతో శ్రీసత్యనారాయణస్వామి కల్యాణ వేడుక నేత్రపర్వంగా జరుగుతుందని ఆలయ ధర్మకర్త శెట్టి బ్రహ్మలింగేశ్వర మోహన్ తెలిపారు. స్వామివారి కల్యాణంలో పాల్గొనే దంపతులు రెండు కొబ్బరి కాయలు, ఆరు అరటి పండ్లు, పువ్వులు, పూల దండ తీసుకురావాలని అర్చకులు రామం తెలిపారు. కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు హాజరుకానున్నారని అన్నవరం దేవస్థానం కార్యనిరాహక అధికారి వీర్ల సుబ్బారావు తెలిపారు.

భమిడిపాటి సత్రం భూములకు కౌలు వేలం రేపు

చోడవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నవరంలో ఉన్న భమిడిపాటి సత్రం భూములకు శుక్రవారం కౌలు వేలం నిర్వహిస్తున్నట్టు దేవదాయ శాఖ అధికారి ఎస్‌వీవీ.సత్యనారాయణ బుధవారం తెలిపారు. జన్నవరంలోని గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వంహిచే ఈ వేలంలో ఆసక్తి కలిగిన రైతులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

చిన్నారులకు నీతి పద్యాలపై శిక్షణ

చోడవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం గ్రంథాలయాధికారి జి.తిరుమలకుమారి చిన్నారులకు నీతి పద్యాలు, వేమన శతకాలపై శిక్షణ ఇచ్చారు.

తప్పుడు మస్తర్లు వేసే వీఆర్ఏలపై చర్యలు

నాతవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం పనులకు రాకుండా ఎవరికైనా మస్తర్లు వేస్తే ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు తీసుకోవాలని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ సూచించారు. గన్నవరంలో ఉపాధి పనులు జరుగుతున్న చెరువు దగ్గరకు వెళ్లి మస్తర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పనులకు రాకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లు తప్పుడు మస్తర్లు వేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణాదేవిపేటలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని సర్పంచ్ లోచల సుజాత అన్నారు. బుధవారం ఎస్సీ కాలనీలో బోరు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నామన్నారు. అందులో భాగంగా మరమ్మత్తులు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపెద్దుకు అంత్యక్రియలు

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలం సీహెచ్ నాగాపురం గ్రామ తాడిపెద్దు (నందీశ్వరుడు) బుధవారం అనారోగ్యంతో మృత్యువాత పడింది. దీంతో గ్రామస్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘురామ్, మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, టీడీపీ నాయకులు బొప్పన ప్రసాద్, వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నర్సీపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇందిరా మార్కెట్లో మంచినూనె డబ్బాలు చోరీ కేసులో పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ గోవిందరావు తెలిపారు. బొంతువీధిలో నందా సాయిరామ్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించామన్నారు. అతని దగ్గర నుంచి ఆయిల్ డబ్బాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఘనంగా గంగాలమ్మతల్లి జాతర

నాతవరం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సరుగుడు గ్రామ గిరిజనుల ఆరాధ్య దైవం గంగాలమ్మతల్లి జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. అలాగే గంగాలమ్మతల్లి జాతరను పురస్కరించుకుని పెద్ద రాటలు, ఉయ్యాలను ఏర్పాటు మహిళలు ఉత్సాహంగా ఊరేగారు. ఈ జాతరలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, సర్పంచ్ గంగరాజు మాజీ సర్పంచ్ పట్టెం రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

A.P. SAMAGRA SHIKSHA, ANAKAPALLI DISTRICT

DEPARTMENT OF SCHOOL EDUCATION
e-procurement Tender Notice

Tender is invited from Contractors for "Repairs to Govt. B.C. Boys Hostel at Ravulammapalem village in Sabbavaram Mandal with an estimate cost of Rs.10.00 Lakhs". **Start Date :** 01-05-2025 at 4 P.M. **Last date:** 05-05-2025 upto 3.00 P.M.

Note : Details can be viewed at https://tender.eprocurement.gov.in or Contact in person at the office of the E.E., A.P.S.S. Anakapalli District. Cell : **8978300160.**

Sd/- The **EXECUTIVE ENGINEER,**
A.P. Samagra Shiksha, Anakapalli District



అంతులేని వేదన



వెంకటరావు బంధువుల విలాపం



మహేశ్ తల్లిని ఓదారుస్తున్న హోం మంత్రి అనిత



రోదిస్తున్న వెంకటరత్నం బంధువు మహాలక్ష్మి



విలపిస్తున్న వెంకటరావు భార్య

యువ దంపతులకు కన్నీటి వీడ్కోలు

మధురవాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సిం హాచలంలో గోడకూలిన ఘటనలో మృతి చెం దిన చంద్రంపాలేనికి చెందిన యువ దం పతు లు పిళ్లా మహేష్, శైలజ మృతదేహా లకు బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహి తులు కన్నీటిధారల నడుమ బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. పెద్దఎత్తున తరలివచ్చి గ్రామస్థులు అంత్యక్రి యల్లో పాల్గొన్నారు. యువ దంపతులు, శైల జ కుటుం బసభ్యుల రోదన మిన్నంటింది. న గరంలోని హెచ్‌బీ కాలనీకి చెందిన శైలజ తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జారి మహాలక్ష్మి మృతదేహాలకు అక్కడే అంత్యక్రి యలు జరిపారు. ఈ పరిస్థితి ఏ కుటుంబా నికీ రాకూడదంటూ పలువురు నిట్టూర్చారు. కాగా మహేష్ కుటుంబసభ్యులను వివిధ పార్టీల నేతలు పరామర్శించి, ఓదార్చారు.

మృతుల కుటుంబసభ్యుల రోదనతో కేజీహెచ్ వద్ద తీవ్ర విషాదం

» బాధిత కుటుంబాలను పరామర్శించిన రాజకీయ నాయకులు

బంధువుల ఆర్తనాదాలు, స్నేహితులు, కుటుంబసభ్యుల రోదనతో కేజీహెచ్‌లో విషాద వాతావరణం నెలకొంది. సింహగిరిపై జరిగిన ఘటనలో మృతదేహాలను ఇక్కడి మార్చురీకి తరలించారు. హోంమంత్రి అనిత, కూటమి ఎమ్మెల్యేలు, మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు చేరుకుని బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతదేహాలకు సత్వరం పోస్టుమార్టం ప్రక్రియను పూర్తిచేయించి, స్వస్థలాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



సింహగిరిపై గోడ కూలిన ప్రదేశంలో అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత



సింహగిరిపై క్యూలైన్ వద్ద కూలిన గోడ





మృతదేహాలను వెలికితీసి, తరలిస్తున్న సహాయక సిబ్బంది



ఘటన వివరాలు తెలుసుకుంటున్న ఎంపీ శ్రీభరత్



కేజీహెచ్ మార్చురీ వద్ద కూటమి నాయకులు



సింహగిరిపై గోడ నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా

మృతుల కుటుంబాలకు నష్ట పరిహారానికి డిమాండ్

» కేజీహెచ్ వద్ద బాధితులతో చర్చించిన హోం మంత్రి అనిత , ఎమ్మెల్యేలు

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో మృతులకు రూ.కోటి చొప్పున పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని వారి కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. పరామరకుపరామర్శించేందుకు వచ్చిన హోం మంత్రి అనితతోపాటు ఎమ్మెల్యేలను నిలదీశారు. న్యాయం చేసే వరకు పోస్టుమార్టం చేయవద్దని నినదించారు. మార్చురీ వద్ద వామపక్ష పార్టీల ప్రతినిధులతో కలిసి నినాదాలు చేశారు. అయి తే తమ చేతుల్లో లేదని కొందరు నేతలు చెప్పగా.. అవసరమైతే సీఎం చంద్రబాబుతో ప్రకటన చేయించాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా మంత్రి అనిత బాధిత కుటుంబసభ్యులతో చర్చించారు. ఎమ్మెల్యేలు వెలగపూడి, ఇతర నాయకులు పలుమార్లు వారితో మంతనాలు జరిపారు. ప్రభుత్వం సాయం అందించడంతో పాటు పిల్లలను చదివిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయినా వారు పట్టువీడలేదు. దీంతో మళ్లీ చర్చలు జరిపారు. అనంతరం బాధితులకు రూ.25 లక్షల చొప్పున పరిహారంతో పాటు విద్యార్హతలను బట్టి ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పిస్తామని మంత్రి ప్రకటించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు మృతదేహాలను తరలించారు. ఈ సమయంలో ఉమా మహేష్ తండ్రి అప్పలనాయుడు ఇక్కడి నుంచి వెళ్లిపోతే న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేయడంతో మంత్రి అనిత సర్ది చెప్పారు.



మృతుల కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

ఏటా ఏదో ఒక గందరగోళం!

అస్తవ్యస్తంగా చందనోత్సవం నిర్వహణ

» గతంలో క్యూలైన్లలో తోపులాట, ట్రాఫిక్ జామ్

» ఇప్పుడు ఏకంగా నిండు ప్రాణాలు బలి

» ముందస్తు ఏర్పాట్లలో పూర్తి వైఫల్యం

» ఘటన తర్వాత సంప్రోక్షణ చేయకుండానే.. భక్తులకు దర్శనాలపై తీవ్ర విమర్శలు

అమరావతి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరుగుతున్న వరుస సంఘటనలు భక్తులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. వైకుంఠ ఏకాదశి టికెట్ల క్యూలైన్లలో జరిగిన తొక్కిసలాటలో తిరుపతిలో ఆరుగురు మరణించిన ఘటన మరువక ముందే సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో గోడ కూలి పలువురు భక్తులు మృతిచెందారు. సింహాచలం దేవస్థానంలో ఏటా చందనోత్సవం నిర్వహిస్తున్నారు. భక్తులు లక్షల్లో వస్తారని అధికారులకు అంచనా ఉంది. దానికి తగినట్టు పకడ్బందీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కానీ చందనోత్సవం సమయంలో దేవదాయ శాఖ అధికారులు ఎప్పుడూ విఫలం అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత నాలుగేళ్లుగా ఈ సమయంలో సింహగిరిపై ఏదొక ఒక సంఘటన జరుగుతూనే ఉంది. 2022, 2023లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ రెండేళ్లు సాధారణ భక్తులు స్వామివారి దర్శనం కోసం తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. 2023లో ఐదు గంటలపాటు కొండపై ట్రాఫిక్ నిలిచిపోయింది. దేవదాయ శాఖ, స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారుల మధ్య సమన్వయ లోపం కూడా భక్తులకు నరకం చూపిస్తోంది. వీరందరి నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా ఈసారి పెను విషాదం చోటుచేసుకుంది. నిజానికి, చందనోత్సవానికి ముందు కలెక్టర్, ఎస్పీ, దేవదాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు రెండు, మూడుసార్లు సమీక్షలు నిర్వహించారు. అక్కడ ఏం సమీక్షించారో తెలియదుగానీ, గత రెండు, మూడేళ్ల అనుభవాలను బట్టిచూస్తే ముందస్తు ప్రణాళిక రచనలో అధికారులంతా విఫలమయ్యారని తెలుస్తోంది. దాదాపు పది, పదిహేను రోజుల నుంచి చందనోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ గోడ కట్టి కేవలం నాలుగు రోజులు మాత్రమే అయింది. గోడ నిర్మాణం చేపట్టక ముందు నుంచే ఆ ప్రాంతం నుంచి రూ.300 క్యూలైన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. అలాంటప్పుడు అంత భారీ గోడ నిర్మాణం ఎందుకు చేపట్టారని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. కాగా, చందనోత్సవం రోజున ఆలయ ప్రాంగణంలో భక్తుల మృతి తర్వాత ఆలయాన్ని సంప్రోక్షన చేయాలి. కానీ, అధికారులు భక్తులను దర్శనాలకు అనుమతించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సంప్రోక్షన చేయకుండా దర్శనాలకు ఎలా అనుమతిస్తారంటూ ప్రశ్నలు ఎదురవుతున్నాయి.



చంద్రంపాలెంలో యువ దంపతుల మృతదేహాలకు నివాళులర్పించి, వారి బంధువులను ఓదారుస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి

» మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. కేజీహెచ్‌లోని మార్చురీ వద్ద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాసిరకం పనులతోనే ఘటన జరిగిందన్నారు. దీనిని రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని, తప్పునకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, తైనాల విజయ్‌కుమార్, తదితరులున్నారు.



మృతుల బంధువులను పరామర్శించేందుకు కేజీహెచ్‌కు వస్తున్న వైసీపీ నాయకులు అమర్‌నాథ్, కేకే రాజు, చిన్న శ్రీను తదితరులు

ఘనంగా సహస్ర ఘటాభిషేకం



కలశాలతో త్రిదండి రామానుజ స్వామి, శ్రీవైష్ణవులు

సింహాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చందనోత్సవం అనంతరం బుధవారం రాత్రి వరాహలక్ష్మీనృసింహ స్వామికి సంప్రదాయబద్ధంగా సహస్ర ఘటాభిషేకాన్ని నిర్వహించారు. గంగధారలో పవిత్ర స్నానాలు ఆచరించిన శ్రీవైష్ణవ స్వాములు మట్టి కలశాల్లో గంగధారను నింపుకున్నారు. ఆధ్యాత్మికవేత్త త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి ప్రధాన రజిత కలశంలో జలం సేకరించి ముందుకు నడిచారు. అనంతరం పురుషసూక్తం, శ్రీసూక్తం పఠిస్తూ గర్భాలయం చేరుకోగా జీయర్ స్వామి, అర్చకులు నిజరూపంలోని మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. ముందుగా సిద్ధం చేసిన రజిత కలశాలతో అష్టోత్తర శత (108) పంచామృతాభిషేకం చేశారు.

CLASSIFIEDS

డాక్యుమెంట్లు పోయినవి

మడిమల్ల గౌరీష్ S/o. దుర్గారావు (లేటు), డో.నెం.57-3-102, అజనగిరి, దువ్వాడ, విశాఖపట్నం కాపురస్తుడను. నేను తేది 24-04-2025న విశాఖపట్నం మాధవదార దగ్గరలో బైక్ మీద ప్రయాణిస్తుండగా నా యొక్క డాక్యుమెంట్ నెం.344/2015, 4906/2018, 7700/2021, 4784/2021ల్లు గల దస్తావేజులు పోయినవి. దొరికిన యెడల ఈ దిగువ ఫోన్‌కు సంప్రదించగలరు.
8885770801

FLAT FOR SALE

★ G+3 Building, 7000 sft. 3 BHK (1) 2 BHK (5) E/F, Lift, Car Parking at Prasanthi Nagar, Near Sivalayam, PENDURTHI, VSP. Ph: 99492 27994
AJV_231187

CHANGE OF NAME

★ I, RAPARTHI BANGA RAJU (Old Name), S/o. Raparthi Bangaru Rao, resident of D.No.1-21-1, Raja Street, Chamalapalli, Vepada, Vizianagaram Dt. Change my name from RAPARTHI BANGA RAJU (Old Name) to RAPARTHI BANGARU RAJU (New Name). Henceforth I am being called as RAPARTHI BANGARU RAJU (New Name) for all purposes.
AJV_231599

CHANGE OF NAME

★ I, SHAIK MASTAN SAHIB (Old Name), S/o. Shaik Nabi Saheb, resident of D.No.5-74, Rangaraya Colony, Bandapuram, Devarapalli, East Godavari. Change my name from SHAIK MASTAN SAHIB (Old Name) to SHAIK MASTAN (New Name). Henceforth I am being called as SHAIK MASTAN (New Name) S/o. Shaik Nabi Saheb, for all purposes.
AJV_231600

For Advertisement Contact :
9963231176, 9966165093

TO-LET COMMERCIAL

★ K.Kotapadu Jn., 3200 sft. Commercial building for Long Lease, 1500 sft.-GF, 1700 sft.-FF, suitable for Banks, Schools etc. Cont.: 9849261662.
AJV_231199

LAND FOR SALE

» 8 ఎకరముల ఫార్మ్ ల్యాండ్ అమ్మకం @ శ్రీకాకుళం, మామిడి, టేకు చెట్లుతో, 3 బోర్స్, ట్రాన్స్‌ఫార్మర్‌తో వున్నది. చిలకపాలెం జంక్షన్‌కు 5 km పరిధిలో కలదు.
✆ 99598 16600 / 99856 54376
AJB- 256

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సింహగిరికి పోటెత్తిన భక్తులు



చందనోత్సవంలో పాల్గొన్న ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యులు



జనసంద్రంగా మారిన సింహగిరి



అప్పన్న నిజరూప దర్శనానికి బారులు తీరిన భక్తులు



సింహగిరిపై కురుస్తున్న భారీ వర్షం



అప్పన్న దర్శనానికి ఘాట్ రోడ్డుపై క్యూ కట్టిన భక్తులు

అంబులెన్స్‌ల సైరన్లతో హోరెత్తిన సింహగిరి

... 5వ పేజీ తరువాయి

అధికారులు వెంటనే అంబులెన్స్‌లను రప్పించారు. శిథిలాల కింద ఎక్కువ మంది ఉన్నారని గుర్తించడంతో కొండ దిగువ నుంచి మరికొన్ని అంబులెన్స్‌లు తెప్పించారు. మొత్తం 14 అంబులెన్స్‌లను మృతదేహాలను, గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించడానికి ఉపయోగించారు. ట్రాఫిక్‌లో వీటికి లైన్ క్లియర్ చేయడానికి కొండ దిగువన కొద్దిసేపు బస్సులను నిలిపివేశారు. వీవీఐపీ వాహనాలు తప్ప ఇంకేమీ రాకుండా పోలీసు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ బాధితుల తరలింపును దగ్గరుండి పర్యవేక్షించారు.

కమనీయం... అప్పన్న నిజరూపం

... 5వ పేజీ తరువాయి

ముద్దలను ఉంచారు. షోడశోపచార పూజలు చేసిన తరువాత ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యులకు తొలిదర్శనం కల్పించారు. తెల్లవారుజామున 2.45 గంటల నుంచి సాధారణ భక్తులను దర్శనానికి అనుమతించారు.

తరలివచ్చిన భక్తులు

స్వామిని నిజరూపంలో దర్శించుకునేందుకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, ఒడిశా నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో అర్ధరాత్రి నుంచే క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ప్రముఖులకు ఉదయం ఆరు గంటల వరకు మాత్రమే అంతరాలయ దర్శనాలు కల్పించిన అధికారులు అనంతరం నీలాద్రిగుమ్మం వద్ద గేటుకు తాళాలు వేశారు. ఇదిలావుండగా తెల్లవారుజామున జోడుభద్రాల వద్ద రూ.300 క్యూ సమీపంలో గోడ కూలి ఏడుగురు మృతి చెందడంతో సర్వత్రా ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో భక్తుల రాక తగ్గింది. ఆ తరువాత క్రమేపీ రద్దీ పెరుగుతూ ఉదయం పదిన్నర గంటల సమయానికి నిర్దేశించిన క్యూలను దాటి సుమారు 1.5 కిలోమీటర్ల పొడవున ఘాట్‌రోడ్డుపైకి చేరింది. తెల్లవారుజామున భారీవర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. దీంతో మరింతమంది భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చారు. ఆ తరువాత వర్షం కురిసినప్పటికీ భక్తుల తాకిడి తగ్గలేదు. పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు సింహాద్రినాథుని నిజరూప దర్శనం చేసుకున్నారు.

సంప్రదాయబద్ధంగా సహస్ర ఘటాభిషేకం

ఆలయ ఆచారం ప్రకారం రాత్రి 9.30 గంటల సమయంలో ఆధ్యాత్మికవేత్త త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయరు స్వామి పర్యవేక్షణలో సుమారు నాలుగు వందల మంది శ్రీవైష్ణవులు అంతరాలయంలో స్వామికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఆ తరువాత తొలివిడత చందన సమర్పణ గావించి, శీతలోపచారాలు సమర్పించి కర్పూర నీరాజనాలిచ్చారు. అప్పన్నను నిత్య రూపంలోకి తీసుకురావడంతో చందనోత్సవం పరిసమాప్తమయింది.